

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 07 | సంచిక 50 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 20, జనవరి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# నియంత రాజకీయం..
# ఎస్సీ అధికారులే టార్గెట్!












**ఫేక్ వీడియోలతో కర్ణాటక డీజీపిని ఇరికించే ప్లాన్**

**ప్లాన్ చేసి,ఎర వేసి,సీసీ కెమెరా,సెల్ ఫోన్ లో వీడియోలు తీసి రాజకీయ లబ్ధి**

**ఇంకా కుల కుట్రలకు బలవుతున్న ఉన్నతాధికారులు**

**కుట్ర పూరిత కుయుక్తులకు డీజీపీ బలి**

**గతంలో జరిగిన సంఘటనను తెరపైకి తెచ్చి రాజకీయ లబ్ధి**

**డాక్టర్,బరిగెల శివ జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

కర్ణాటకలో డీజీపీ హోదా కలిగిన ఐపీఎస్ అధికారి ఒకరు తన కార్యాలయంలోని మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు వీడియో బయట పెట్టి, రాజకీయ లబ్ధి పొందేదుకు కర్ణాటక ప్రభుత్వం లోని మంత్రి స్థాయి నాయకులు రాజకీయ కుట్రలకు తెరలేపారు. ఎస్సీ అధికారులకు మద్దతిస్తావా..? నువ్వెంటో చూపిస్తా మంటూ ఒక ఐపీఎస్ బలి చేసేందుకు పావులు కదిపారు. ప్రత్యర్థిను గెలవలేక మరో పద్దతిలో పన్నాగాం పన్నారు. అయన ఆదేశంతో రహస్య కెమెరాలో బందించేదుకు సిద్దమైంది ఓ టీమ్. ఎట్టకేలకు బట్టబయలు చేసింది. ఈ వీడియోలో డీజీపీ హోదా కలిగిన ఐపీఎస్ అధికారిని డాక్టర్ రామచంద్రరావును పావును చేసింది.

**లేవనెత్తుతున్న ఎన్నో ప్రశ్నలు..**

ఆయన ప్రస్తుతం పౌర హక్కుల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌లో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పనిచేస్తున్నారు. అయన కార్యకలాపాలు తెలిసి డీజీపీ కార్యాలయంలో సీ సీ టీవీ ఫుటేజ్ రహస్యంగా రికార్డ్ చేయించేంతగా ఎవరికీ ఉంటుంది. అధికారిక పనివేళల్లో డాక్టర్ రామచంద్రరావు మహిళలతో సన్నిహితంగా సంభాషిస్తున్నట్లు చిత్రీకరించారు. బాత్రూమ్ లో సైతం వెంటాడిందెవరు. ఉన్నతాధికారి భద్రత లోపం చర్య ఎవరిదీ. ఇలా అనేక ప్రశ్నలు లేవనేత్తుతున్నాయి. ఎస్సీ అధికారులనే ఎందుకు టార్గెట్ చేస్తున్నారు..?

**ఎస్సీ అధికారులే ఎందుకు లక్ష్యం?**

ఈ వ్యవహారంలో మరో కీలక కోణం ఎస్సీ వర్గానికి చెందిన ఉన్నతాధికారులే ఎందుకు పదే పదే టార్గెట్ అవుతున్నారు? ఎస్సీ అధికారులకు అండగా నిలిచినందుకే డీజీపీపై కక్ష సాధింపు చర్యలు జరుగుతున్నాయా..? రాజకీయ లబ్ధి కోసం సామాజిక వర్గాలను ఎదురుదాడికి వాడుకుంటున్నారా..? అన్న ఆరోపణలు - మిగతా 2లో..

## రాజకీయాల్లోకి ఎంట్రీ, వీధి కుక్కల అంశాలపై రేణు దేశాయ్ ఏమన్నారంటే?

హైదరాబాద్‌లో రేణు దేశాయ్ ప్రెస్ మీట్

రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం లేదని వెల్లడి

వీధి కుక్కలను చంపేయడంపై తీవ్ర ఆగ్రహం

ఒక కుక్క కరిస్తే వందల కుక్కలను చంపుతున్నారని మండిపాటు


ఒక్క మగాడు అత్యాచారానికి పాల్పడితే అందరూ రేపిస్టులు అవుతారా అని నిలదీత




2

## వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క



3

## హరీశ్ రావును రేవంత్ రెడ్డి ఎదుర్కోలేక కక్ష సాధింపు: సిట్ నోటీసులపై కేటీఆర్

6

## హైదరాబాద్‌లో 137 ప్లాట్లను వేలం వేయనున్న 'రాజీవ్ స్వగృహ'

తొర్రూర్, కుర్మల్‌గూడ, బహదూర్‌పల్లిలో 137 ప్లాట్ల వేలం

ఫిబ్రవరి 7, 8 తేదీల్లో వేలం వేయనున్నట్లు కార్పొరేషన్ ఎండీ వెల్లడి

బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధర నిర్ణయం



తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ లిమిటెడ్

Notification No.11/TGRSCL/EM/Auction/Plots/2026, Dated: 20-01-2026

తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ లిమిటెడ్ బహిరంగ వేలం ద్వారా ప్రజలకు ఓపెన్ ప్లాట్లను సొంతం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది.

| ప్రాంతం / జిల్లా | ప్లాట్ల సంఖ్య | ప్లాట్ / ల్యాండ్ పార్శిల్ విస్తీర్ణం (చదరపు గజాలలో) సుమారుగా | చదరపు గజానికి కనీస ధర (రూ.లలో) | కనీస బిడ్ పెంపుదల చదరపు గజానికి (రూ. లలో) | దరావత్తు మొత్తం (రూ.లలో) | దరావత్తు చెల్లింపుకు చివరి తేదీ | వేలం తేదీ | లొకేషన్ కోసం దయచేసి క్రింది QR కోడ్‌ను స్కాన్ చేయండి |
|---|---|---|---|---|---|---|---|---|
| తొర్రూర్ రంగారెడ్డి | 105 | 200 నుండి 500 వరకు | 25,000 | 500 | 2,00,000 | 06-02-2026 సా. 5.00 గంటల వరకు | 07-02-2026 @ 10.30 am to 5.00 pm 08-02-2026 @ 10.30 am to 1.30 pm | |
| బహదూర్‌పల్లి మేడ్చల్-మల్కాజిగిరి | 12 | 200 నుండి 1000 వరకు | కార్నర్ ప్లాట్లు @ 30,000 ఇతర ప్లాట్లు @ 27,000 | 500 | 3,00,000 | 07-02-2026 సా. 5.00 గంటల వరకు | 08-02-2026 @ 2.00 pm to 3.00 pm | |
| కుర్మల్‌గూడ రంగారెడ్డి | 20 | 200 నుండి 300 వరకు | 20,000 | 500 | 2,00,000 | 07-02-2026 సా. 5.00 గంటల వరకు | 08-02-2026 @ 3.00 pm నుండి | |

కొన్ని ప్లాట్లు మాత్రమే ఉన్నవి

ప్రత్యేకతలు

వేలం నిర్వహించు స్థలం

సైట్ వివరాల కోసం సంప్రదించండి:

తొర్రూరు & కుర్మల్‌గూడ : 8121022230, 9959053583, 7993455775

2



## ఆదివాసీ ఆరాధ్య దైవక్షేత్రం మేడారం పునరుద్ధరణ పూర్తి

ప్రజలకు అంకితం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

2

## 200మంది పేద ప్రజలను విమానంలో తిరుపతికి తీసుకెళ్లిన రాకంచర్ల సర్పంచ్ పెంటన్న

**నేను సంపాదించే సంపాదనలో 30 శాతం ప్రజలకే చెందాలి**

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**



వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలో రాజంచర్ల గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేసే వ్యక్తి, మాటలతో కాదు పనులతో నాయకత్వం చూపించే నాయకుడు, ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించే మహానుభావుడు, ఉత్తమ సర్పంచ్ రాకంచర్ల సర్పంచ్ పెంటన్న అని పూడూరు మండల ప్రజలు, అభిమానులు ఆయనను కొలుస్తారు. వరుసగా మూడు సార్లు సర్పంచ్ గా గెలిచిన పెంటన్న నాయకత్వంలో గ్రామం ఆదర్శవంతంగా నిలవబోతుందన్నారు, ప్రజల ఆనందమే తన ఆనందంగా భావించే వ్యక్తినీ అని ఆయన అన్నారు, ప్రజలకు సేవ చేయడమే తన ధ్యేయంగా భావించే గొప్ప నాయకుడు, తేదీ 19/01/2026 సోమవారం ఆయన పుట్టిన పుట్టినరోజు సందర్భంగా.. పూడూరులో మండలంలో పేద ప్రజలను 200 కుటుంబాలను తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి విమానంలో తీసుకెళ్లాడు. ఇవే కాకుండా పరిగి నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు, ఎన్నో మోటివేషన్ లు క్లాస్ లు స్కూల్ లో నిర్వహించాడు, పేద ప్రజలకు అండగా నిలుస్తున్నాడు ఈ రాకంచర్ల పెంటన్న. తన సంపాదనలో 30 శాతం నన్ను గెలిపించిన ప్రజలకు చెందాలని నా ఉద్దేశం అని చెప్పుకొచ్చారు. మా జై భీమ్ న్యూస్ నుంచి రాకంచర్ల సర్పంచ్ పెంటన్న కు పుట్టిన పుట్టినరోజు శుభాకాంక్షలు.

## రాజకీయాల్లోకి ఎంట్రీ, వీధి కుక్కల అంశాలపై రేణు దేశాయ్ ఏమన్నారంటే?


**హైదరాబాద్‌లో రేణు దేశాయ్ ప్రెస్ మీట్**
**రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం లేదని వెల్లడి**
**వీధి కుక్కలను చంపేయడంపై తీవ్ర ఆగ్రహం**
**ఒక కుక్క కరిస్తే వందల కుక్కలను చంపుతున్నారని మండిపాటు**
**ఒక్క మగాడు అత్యాచారానికి పాల్పడితే అందరూ రేపిస్టులు అవుతారా అని నిలదీత**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తనకు రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం లేదని ప్రముఖ సినీ నటి రేణు దేశాయ్ స్పష్టం చేశారు. హైదరాబాద్?లోని ప్రెస్ క్లబ్?లో ప్రముఖ యాంకర్ రష్మితో కలిసి ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజకీయాల్లోకి వస్తారా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా ఆమె పై విధంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆమె వీధి కుక్కలను చంపడంపై తీవ్రంగా స్పందించారు. ఒక కుక్క కరిస్తే వందల కుక్కలను నిర్దాక్షిణ్యంగా చంపేస్తున్నారని, మరి ఒక్క మగాడు అత్యాచారానికి పాల్పడితే అందరు మగాళ్లు రేపిస్టులు, హంతకులు అవుతారా? అని ఆమె ప్రశ్నించారు. కుక్క కాటు కారణంగా మనిషి చనిపోతే స్పందించే వ్యవస్థలు రోడ్డు ప్రమాదాలు, హత్యలు, అత్యాచారాలపై ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. సమాజంలో చిన్నారులపై అత్యాచారాలు జరిగినప్పుడు ఎవరూ స్పందించడం లేదని మండిపడ్డారు. ఇటీవల నిజామాబాద్ జిల్లాలో ఒక గ్రామ పంచాయతీ సర్పంచ్ వందల కుక్కలను చంపడమేమిటని ప్రశ్నించారు. కుక్క, ఆవు, గేదె, పిల్లి, కోతి ఇవన్నీ ప్రాణులు కాదా అని నిలదీశారు. వీధి కుక్కల సంఖ్య పెరగడానికి కారణం మన చుట్టూ ఉన్న అపరిశుభ్ర పరిస్థితులేనని వెల్లడించారు. కుక్కలు పెరగడానికి గల అపరిశుభ్ర పరిస్థితులపై ఎవరూ ఆలోచన చేయడం లేదని అన్నారు. నిద్ర లేచిన దగ్గరి నుంచి కాలభైరవుడిని పూజిస్తారని, మరోవైపు కుక్కలను చంపుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కరు అత్యాచారానికి పాల్పడితే మగవాళ్లందరినీ జైల్లో పెట్టడం లేదు కదా అన్నారు. తాను ఇంత గట్టిగా మాట్లాడినందుకు తనను జైల్లో పెట్టుకుంటే పెట్టుకోవచ్చని అన్నారు. వాహనాలు ఢీకొట్టడం వల్ల రోజుకు వందల సంఖ్యలో కుక్కలు గాయపడుతున్నాయని, అవి ఎవరి వద్దకు వెళ్లి ఫిర్యాదు చేస్తున్నాయని ప్రశ్నించారు. ఈ ప్రెస్ మీట్ వల్ల తనపై నెగిటివిటీ పెరుగుతుందని తనకు తెలుసని, అయినా తాను భయపడనని అన్నారు. తాను చెప్పడం వల్ల ఒక్కరైనా మారతారేమో అని ఆశిస్తున్నానని అన్నారు. ప్రభుత్వం వీధి కుక్కలకు ప్రత్యేక షెల్టర్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విదేశీ బ్రీడ్స్ పెంచుకునే యజమానులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.

## హైదరాబాద్‌లో 137 ప్లాట్లను వేలం వేయనున్న 'రాజీవ్ స్వగృహ'

**తొర్రూర్, కుర్మల్‌గూడ, బహదూర్‌పల్లిలో 137 ప్లాట్ల వేలం**
**ఫిబ్రవరి 7, 8 తేదీల్లో వేలం వేయనున్నట్లు కార్పొరేషన్ ఎండీ వెల్లడి**
**బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధర నిర్ణయం**


తెలంగాణ ప్రభుత్వం
తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ లిమిటెడ్
Telangana Rajiv Swagruha Corporation Limited
Notification No.11/TGRSCL/EM/Auction/Plots/2026, Dated: 20-01-2026
తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ లిమిటెడ్ బహిరంగ వేలం ద్వారా ప్రజలకు ఓపెన్ ప్లాట్లను సొంతం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది.
తొర్రూరు బహదూర్‌పల్లి కుర్మల్‌గూడ

| ప్రాంతం / జిల్లా | ప్లాట్ల సంఖ్య | ప్లాట్ / ల్యాండ్ పార్సిల్ విస్తీర్ణం (చదరపు గజాలలో) సుమారుగా | చదరపు గజానికి కనీస ధర (రూ.లలో) | కనీస బిడ్ పెంపుదల చదరపు గజానికి (రూ. లలో) | దరావత్తు మొత్తం (రూ.లలో) | దరావత్తు చెల్లింపుకు చివరి తేదీ | వేలం తేదీ | లొకేషన్ కోసం దయచేసి క్రింది QR కోడ్‌లను స్కాన్ చేయండి |
|---|---|---|---|---|---|---|---|---|
| తొర్రూర్ రంగారెడ్డి | 105 | 200 నుండి 500 వరకు | 25,000 | 500 | 2,00,000 | 06-02-2026 సా. 5.00 గంటల వరకు | 07-02-2026 @ 10.30 am to 5.00 pm 08-02-2026 @ 10.30 am to 1.30 pm | |
| బహదూర్‌పల్లి మేడ్చల్-మల్కాజిగిరి | 12 | 200 నుండి 1000 వరకు | కార్నర్ ప్లాట్లు @ 30,000 ఇతర ప్లాట్లు @ 27,000 | 500 | 3,00,000 | 07-02-2026 సా. 5.00 గంటల వరకు | 08-02-2026 @ 2.00 pm to 3.00 pm | |
| కుర్మల్‌గూడ రంగారెడ్డి | 20 | 200 నుండి 300 వరకు | 20,000 | 500 | 2,00,000 | 07-02-2026 సా. 5.00 గంటల వరకు | 08-02-2026 @ 3.00 pm నుండి | |

కొన్ని ప్లాట్లు మాత్రమే ఉన్నవి
- EMDని మీసేవ కేంద్రాల ద్వారా RTGS/NEFT/నెట్ బ్యాంకింగ్ ద్వారా గానీ లేదా మేనేజింగ్ డైరెక్టర్, TGRSCL, హైదరాబాద్ వారి పేరు మీద తీసిన డిమాండ్ డ్రాఫ్ట్‌ల ద్వారా గానీ చెల్లించవచ్చు.
- మీసేవా రసీదు లేదా డిమాండ్ డ్రాఫ్ట్‌లను వేలం రోజున వేలం జరిగే ప్రదేశానికి తీసుకురావాలి

ప్రత్యేకతలు
- 100% ఎటువంటి చిక్కులు లేని క్లియర్ టైటిల్ గల తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ లిమిటెడ్ కు చెందినవి.
- ప్రతిపాదిత ప్లాట్లు ప్రధాన ప్రదేశాలలో మరియు మంచి కనెక్టివిటీతో పూర్తిగా అభివృద్ధి చెందిన ప్రాంతంలో ఉన్నాయి.
- తొర్రూర్ సైట్ ORR & ఆదిబట్ల IT కారిడార్‌కు సమీపంలో ఉంది.

వేలం నిర్వహించు స్థలం
అవిక కన్వెన్షన్, తారా కన్వెన్షన్ ప్రక్కన ORR Exit no-11, పెద్ద అంబర్ పేట్ హైదరాబాద్-501505
సైట్ వివరాల కోసం సంప్రదించండి:
తొర్రూరు & కుర్మల్‌గూడ : 8121022230, 9959053583, 7993455775

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 137 ఓపెన్ ప్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ నిర్ణయించింది. ఈ మేరకు రంగారెడ్డి జిల్లాలోని తొర్రూర్ (105 ప్లాట్లు), కుర్మల్‌గూడ (20 ప్లాట్లు), మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని బహదూర్‌పల్లిలో (12 ప్లాట్లు) గల మొత్తం 137 ప్లాట్లను వేలం వేయనున్నట్లు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 7, 8 తేదీల్లో వేలం ప్రక్రియ ఉంటుందని ఆయన వెల్లడించారు. బహిరంగ మార్కెట్ ధరల కంటే తక్కువగా, చదరపు గజానికి రూ.20 వేల నుంచి రూ.30 వేల మధ్య ధరలను నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల కొనుగోలుదారులు మీ-సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ యంత్రాంగమే ఈ ప్లాట్లను అభివృద్ధి చేయడం వల్ల కొనుగోలుకు మంచి డిమాండ్ ఉంటుందని ఆయన అన్నారు. ఈ వేలం ప్రక్రియ మరియు ప్లాట్ల వివరాలకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ అధికారిక వెబ్‌సైట్‌ను (https://www.swa-gruha.telangana.gov.in/ais) సందర్శించవచ్చని ఆయన తెలిపారు.

# నియంత రాజకీయం, ఎస్పీ అధికారులే టార్గెట్

నియంత రాజకీయం, ఎస్పీ అధికారులే టార్గెట్ బలపడుతున్నాయి.

**పాత సంఘటన కొత్త రాజకీయ ప్రయోగం..**

బెల్గాంలో పని చేస్తున్న కాలానికి సంబంధించినదిగా చెబుతున్న ఈ వీడియోలను ఇప్పుడు తెరపైకి తెచ్చి, నేటి రాజకీయ అవసరాలకు వాడుకుంటున్నారా..? గతంలో జరిగిన ఘటనను ఇప్పుడు ఆయుధంగా మార్చడం వెనుక ఉన్న అసలు లక్ష్యం ఏమిటన్నదే ప్రధాన చర్చ.

**రన్యారావు కేసుతో లింక్ చేస్తున్నారా?**

అక్రమ బంగారు స్మగ్లింగ్ కేసులో నటి రన్యా రావు పేరు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, ఆ కేసు దారి మళ్లించేందుకే డీజీపీపై సెక్స్ వీడియోల అంశాన్ని తెరపైకి తెచ్చారన్న వాదన కూడా వినిపిస్తోంది. డీజీపీని "నియంత"గా చిత్రీకరించి ప్రజాభిప్రాయాన్ని మలచే ప్రయత్నం జరుగుతోందని కొందరు ఐపీఎస్ అధికారులు బహిరంగంగానే వ్యాఖ్యానించడం గమనార్హం.

**హోంమంత్రి స్పందన.. రాజకీయ వేడి**





వైరల్ వీడియోల నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి డాక్టర్ జి. పరమేశ్వర్ డీజీపీని కలవడానికి నిరాకరించారన్న వార్తలు రాజకీయంగా మరింత వేడిని పెంచాయి. డీజీపీని సస్పెండ్ చేస్తే అది ముఖ్యమంత్రి స్థాయినే ఇబ్బందుల్లో పడేస్తుందన్న అంతర్గత వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

**ఆ తప్పు నేను చేయలేదు..**

వైరల్‌గా మారిన సెక్స్ స్కాండల్ పై డీ జీ పీ స్పందించారు. ఇది తనపై జరిగిన కుట్ర అని, దాని గురించి తనకేం తెలియదని చెప్పుకొచ్చారు. ఎంతో మంది రాజకీయ నాయకుల చేతిలో ప్రభుత్వ అధికారులు బలవుతున్నారని పలువురు చెబుతున్నారు. ఆయన బెల్గాంలో సర్వీస్‌లో ఉన్నప్పుడు ఈ విషయం జరిగిందన్నారు. తరువాత, ఇదంతా ఒక కుట్ర. ఈ వీడియో గురించి తనకు తెలియదని పేర్కొన్నారు.

**డ్రగ్స్, సెక్స్ స్కాండల్స్ పలువురు ఉన్నధికారులు..**

డీజీపీ రామచంద్రరావు రసలీల వీడియో కేసు కర్ణాటక రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం గా మారింది. డ్రగ్స్, నేర కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై కొంతమంది అధికారులను ఇప్పటికే సస్పెండ్ చేశారు. రాజకీయ ప్రభల్యం కోసం ముఖ్యమంత్రి పీఠం పై కన్నేసి కొందరు ఈ కుట్రలకు తెరతీస్తున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎవరు వీడియో తీయించారు... రహస్యంగా చిత్రీకరించడం ఎలా సాధ్యమైందనే ప్రశ్నలు ఇపుడు అందరిలో ఆలోచింపజేస్తున్నాయి.

## హసన్‌పర్తి బ్లాక్ స్పాట్‌లో పోలీసుల కఠిన చర్యలు

**వేగ నియంత్రణతోనే ప్రాణ రక్షణ**

**హసన్‌పర్తి, 19 జనవరి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**



హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెద్ద చెరువు ప్రాంతం వరుస రోడ్డు ప్రమాదాలతో బ్లాక్ స్పాట్గా మారడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించి ప్రాణనష్టం నివారించడమే లక్ష్యంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు. తెలంగాణ పోలీసులు చేపట్టిన "అరైవ్ అలైవ్" క్యాంపెయిన్‌లో భాగంగా ఎస్ఐ రవి ఆధ్వర్యంలో, అందుబాటులో ఉన్న పోలీస్ సిబ్బందితో కలిసి పెద్ద చెరువు బ్లాక్ స్పాట్ ప్రాంతంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులు, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులు, నిత్యం రహదారిపై ప్రయాణించే వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు, ఆటో, కార్ డ్రైవర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటుబెల్ట్ ధరించకపోవడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారుతుందని గుర్తు చేస్తూ, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెంచి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇదే క్రమంలో, జనవరి 10న హసన్‌పర్తి గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రంలో అడ్మిన్ ఎస్ఐ దేవేందర్ ఆధ్వర్యంలో "సురక్షితంగా జీవించండి ఇంటికి చేరుకోండి" అనే నినాదంతో రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దేవేందర్ మాట్లాడుతూ, వేగ నియంత్రణతోనే ప్రాణ రక్షణ సాధ్యమని స్పష్టం చేశారు. డ్రైవింగ్ సమయంలో వేగాన్ని నియంత్రించుకోవడం, ఓవర్టేక్‌లకు దూరంగా ఉండటం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. నిబంధనలు పాటిస్తే వాహనదారులు సురక్షితంగా ఇంటికి చేరడమే కాకుండా కుటుంబాల్లో ఆనందం నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ఐలు శీలం రవి, మల్లికార్జున్, కాంగ్రెస్ 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, కాంగ్రెస్ నాయకుడు జన్ను రవీందర్, ఎర్రగట్టు దేవస్థానం చైర్మన్ అరెల్లి వెంకటస్వామి, స్థానిక ప్రజాప్రతినిధులు, అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను నియంత్రించగలమని పోలీసులు మరోసారి స్పష్టం చేశారు.

## ఆదివాసీ ఆరాధ్య దైవక్షేత్రం

# మేడారం పునరుద్ధరణ పూర్తి





**ప్రజలకు అంకితం చేసిన సీఎం రేవంత్ రెడ్డి**

**మేడారం, 19 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

ఆదివాసీల అతిపెద్ద పండుగగా, ప్రపంచ ప్రసిద్ధ జాతరగా గుర్తింపు పొందిన మేడారం సమ్మక్కసారలమ్మ పుణ్యక్షేత్రం పునరుద్ధరణ పనులు పూర్తికావడంతో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ చారిత్రాత్మక ఆలయ సముదాయాన్ని ప్రజలకు అంకితం చేశారు. వెయ్యేళ్లకు పైగా సాగిన వీరగాథలు, ఆదివాసీ జాతి ఆత్మగౌరవం, సంస్కృతిసంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఈ పవిత్ర క్షేత్రం పునఃప్రారంభం మేడారం చరిత్రలో మరో మైలురాయిగా నిలిచింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కుటుంబ సమేతంగా మేడారం సమ్మక్క సారలమ్మ టెంపుల్ ను దర్శించుకుని సమ్మక్కసారలమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ల ఆశీర్వాదం పొందిన అనంతరం నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు. ఆలయ గద్దెలు, పూజా ప్రాంగణం, భక్తుల సౌకర్యాలను సంప్రదాయ వైభవం ఉట్టిపడేలా, ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడం జరిగిందని అధికారులు వివరించారు. దాదాపు వెయ్యేళ్ల క్రితం కాకతీయుల కాలానికి చెందిన వీరత్వ గాథలు, ఆదివాసీ సమాజపు త్యాగాలు, పోరాటాలకు అద్దం పట్టేలా మేడారం గద్దెలను పునర్నిర్మించారు. ఆలయ ప్రాంగణాన్ని మరింత విశాలంగా, భక్తులు నిర్భయంగా దర్శించుకునేలా రూపొందించారు. ఈ పునరుద్ధరణతో మేడారం జాతర సమయంలో వచ్చే కోట్లాది మంది భక్తులకు మెరుగైన వసతులు లభించనున్నాయి. ఈ చారిత్రాత్మక ఘట్టంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రివర్గ సహచరులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అంతకుముందు గద్దెల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ పైలాన్ మేడారం చరిత్ర, సమ్మక్కసారలమ్మల వీరగాథలను భవిష్యత్ తరాలకు తెలియజేసేలా రూపొందించబడింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, మేడారం కేవలం పుణ్యక్షేత్రమే కాకుండా ఆదివాసీ సమాజ ఆత్మగౌరవానికి, తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని అన్నారు. సమ్మక్కసారలమ్మ జాతరను ప్రపంచ స్థాయిలో మరింత గుర్తింపు పొందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. భక్తుల సౌకర్యాల విస్తరణతో పాటు, సంప్రదాయాలు చెడిపోకుండా అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. మేడారం పుణ్యక్షేత్ర పునరుద్ధరణతో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు మరింత బలం చేకూరిందని, ఇది కేవలం ఈ తరం కోసం మాత్రమే కాకుండా రాబోయే తరాలకు వారసత్వంగా నిలుస్తుందని ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో ఒక విశిష్ట అధ్యాయంగా నిలిచిందని భక్తులు పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత





**మడికొండ కేంద్రంలో 'అరైవ్ అండ్ అలైవ్' కార్యక్రమం బాధిత కుటుంబాల మనోవేదన, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ**

**మడికొండ, 19 జనవరి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి వ్యక్తిగత బాధ్యత అని మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమం మరియు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా, మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని మడికొండ సెంటర్ వద్ద రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో ఎస్ఐలు రాజ్ కుమార్, పోలీసు సిబ్బంది సమిష్టిగా చేపట్టారు. పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను ముందుగా గుర్తించామని, అందులో మడికొండ సెంటర్, ఓఆర్ఆర్ ఎలకుర్తి క్రాస్ రోడ్, ఓఆర్ఆర్ ధర్మసాగర్ అప్రోచ్ రోడ్లు, బట్టుపల్లి చింతలు తదితర ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు.

**బాధిత తల్లిదండ్రుల వేదనతో భావోద్వేగ వాతావరణం..**

ఈ సమావేశంలో రోడ్డు ప్రమాదాల్లో తమ పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు మాట్లాడుతుండగా అక్కడి వాతావరణం భావోద్వేగంగా మారింది. ఒక తండ్రి మాట్లాడుతూ, "మా కొడుకు ఒక్క హెల్మెట్ పెట్టుకోలేదుడ అదే మా కుటుంబానికి శాశ్వతమైన శూన్యతను మిగిల్చింది. ఒక చిన్న నిర్లక్ష్యం వల్ల ఈరోజు మేము మా కొడుకును కోల్పోయాం. ఇంకెవ్వరూ మా లాంటి పరిస్థితిని ఎదుర్కోకూడదు" అని కన్నీళ్లతో చెప్పారు. మరో తల్లి మాట్లాడుతూ, "ఉదయం ఇంటి నుంచి బయల్దేరిన మా బిడ్డ తిరిగి రాలేదు. మద్యం సేవించి వాహనం నడిపిన వాడి నిర్లక్ష్యం మా కుటుంబాన్ని రోడ్డు మీద నిలబెట్టింది. యువత అతి వేగానికి, మద్యం మత్తుకు బలి కావద్దు" అంటూ విజ్ఞప్తి చేశారు. ఇంకొక బాధిత తల్లిదండ్రులు మాట్లాడుతూ, "పోలీసులు చెకింగ్ చేస్తే ఇబ్బంది అనిపించవచ్చు. కానీ పోలీసుల హెచ్చరికలు మీ ప్రాణాలను కాపాడేందుకే. ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ఒక కుటుంబం నాశనం కాకుండా ఉంటుంది" అని అన్నారు.

**ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ వ్యాఖ్యలు..**

ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ మాట్లాడుతూ, "రోడ్డు ప్రమాదాల్లో ఒక వ్యక్తి మరణించడం అంటే అతను మన మధ్య నుంచి వెళ్లిపోవడం మాత్రమే కాదు; ఒక కుటుంబం మొత్తం రోడ్డు మీద పడినట్టే. ఇక్కడ తండ్రిని కోల్పోయిన పిల్లలు, కొడుకును కోల్పోయిన తల్లిదండ్రులు, భర్తను కోల్పోయిన భార్య ఉన్నారు. ప్రమాదాల్లో మరణించిన వారి సగటు వయసు 2040 ఏళ్ల మధ్యే ఉంది. ప్రధాన కారణాలు హెల్మెట్ ధరించకపోవడం, అతి వేగం, మద్యం సేవించి వాహనం నడపడం" అని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలపై మాట్లాడుతూ, "వాహన తనిఖీల్లో ఫైన్లు విధించినప్పుడు కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తారు. కానీ అది ప్రజలను ఇబ్బంది పెట్టడానికి కాదు; వారు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో ఒక హెచ్చరికగా మాత్రమే చెకింగ్ చేస్తాం" అని స్పష్టం చేశారు.

**రోడ్డు భద్రత ప్రతిజ్ఞ..**

అనంతరం పోలీసులు అతి వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్/సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపులో ప్రజలు, వాహనదారులు, యువతతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ (రోడ్ సేఫ్టీ ఓత్) చేయించారుట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని ప్రమాణం చేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని అధికారులు తెలిపారు. ప్రజల సహకారంతోనే రోడ్డు భద్రత సాధ్యమని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు.

# హెల్మెట్ లేకపోతే ప్రమాదమే కాదు నేరం






**భద్రత వారోత్సవాల్లో పోలీసుల స్పష్టం**

**వరంగల్, 19 జనవరి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భద్రత వారోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల రక్షణ లక్ష్యంగా పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలు పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, డీసీపీ ఆర్. ప్రభాకర్ రావు, ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ మార్గదర్శకత్వంలో కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన డీజిల్ కాలనీ బ్లాక్ స్పాట్ వద్ద, రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ూా==×ఎజు ూాచీణ ూూా×ఎజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు ఎలా ప్రాణాంతక నేరాలుగా మారుతున్నాయో, వాహనదారుల నిర్లక్ష్యం వల్ల అమాయకుల ప్రాణాలు ఎలా కోల్పోతున్నాయో పోలీసులు ప్రజలకు స్పష్టంగా వివరించారు. గతంలో ఈ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల ఉదాహరణలను ప్రస్తావిస్తూఅతివేగం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు కేవలం తప్పిదాలు కాదని, అవి ప్రాణాంతక క్రైమ్‌లకు దారి తీసే నేరాలని పోలీసులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలకు గురైన బాధితులను ప్రత్యేకంగా ఆహ్వానించి, వారి అనుభవాల ద్వారా ప్రమాదాల వల్ల కుటుంబాలకు కలిగే ఆర్థిక, మానసిక నష్టాలను ప్రజల ముందుంచారు. బాధితుల వాంగ్మూలాలు స్థానికులను తీవ్రంగా కలచివేశాయి. ఈ కార్యక్రమంలో కాజీపేట ట్రాఫిక్ సీఐ వెంకన్న మాట్లాడుతూరోడ్డు ప్రమాదాల వెనుక మానవ తప్పిదమే ప్రధాన కారణమని స్పష్టం చేశారు. హెల్మెట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలపై కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో చట్టపరమైన శిక్షలు, డ్రైవింగ్ లైసెన్సుల రద్దు, వాహనాల సీజ్ వంటి చర్యలు అమలు చేస్తామని హెచ్చరించారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోతే క్రిమినల్ కేసులు నమోదు కావచ్చని తెలిపారు. ప్రమాద బాధితులతో నేరుగా నిర్వహించిన ఈ అవగాహన సమావేశం ప్రజల్లో తీవ్ర ప్రభావం చూపిందని స్థానికులు పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నేర నివారణకు, రోడ్డు ప్రమాదాల తగ్గింపుకు ఎంతగానో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. పోలీసుల ఈ చొరవ వల్ల వాహనదారులు చట్టాన్ని గౌరవిస్తూ, రోడ్డు ప్రయాణంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ వెంకన్నతో పాటు లాండర్ ఎస్ఐ నవీన్, ట్రాఫిక్ ఎస్ఐ శ్రావణ్, సంపత్, కనక చంద్రం మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల స్పష్టమైన సూచన:

రోడ్డు మీద నిర్లక్ష్యం = నేరం

జాగ్రత్తగా వాహనం నడపడం = ప్రాణ రక్షణ

ప్రజల ప్రాణాలే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసుల చర్యలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

# పార్టీ సూత్రాలకు అనుగుణంగా వ్యవహరించాలి: అరవింద్ లింబావలి

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**



గ్రేటర్ బెంగళూరు అథారిటీకి ముందస్తు ఎన్నికలలో పార్టీ సంస్థాగత దృష్ట్యా కొత్త వార్డు అధ్యక్షులను నియమించినట్లు మాజీ మంత్రి అరవింద్ లింబావలి ప్రకటించారు. నియోజకవర్గంలోని కాటంనల్లూరు శ్రీ మంజునాథ కల్యాణ మంటపంలో జరిగిన గ్రేటర్ బెంగళూరు అథారిటీ ప్రకారం విభజించబడిన గ్రామీణ మండల కొత్త వార్డు అధ్యక్షుల ప్రకటన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు వ్యవస్థీకృతమై పార్టీ సూత్రాలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. జి బి ఎ ఎన్నికలలో అభ్యర్థులను ఎంపికను పార్టీ నిర్ణయిస్తుంది. ఎన్నికల కోసం అని కాకుండా, పార్టీ కోసం క్రమశిక్షణ కలిగిన సైనికులలా వ్యవహరించాలని ఆయన వారికి సూచించారు. వేలాది మంది అక్రమ బంగ్లాదేశ్ వలసదారులు మహదేవపుర నియోజకవర్గంలో నివసిస్తున్నారు. ప్రభుత్వం వారి గురించి జాగ్రత్తగా ఉండాలి మరియు వారు ఓటరు జాబితాలో చేర్చబడకుండా చూసుకోవాలి. అటువంటి వ్యక్తులు ఇప్పటికే చేర్చబడి ఉంటే జాబితా నుండి తొలగించాలని మనమందరం ప్రభుత్వాన్ని కోరాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన వార్డు అధ్యక్షులను అభినందించారు మరియు పార్టీని నిర్వహించడంలో మరియు పార్టీ యొక్క సమగ్ర అభివృద్ధిలో నిర్వహించాల్సిన బాధ్యతల గురించి సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా, మహదేవపుర నియోజకవర్గ గ్రామాంతర మండల అధ్యక్షుడు హూడీ పిల్లప్ప, మాజీ అధ్యక్షుడు నటరాజ్, పాపన్న, చన్నసంద్ర చంద్రశేఖర్, కృష్ణమూర్తి, అస్లాం, లక్ష్మీనారాయణ వంటి పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

# కఠినమైన ఖాకీ డ్రస్సు వెనుక వెన్నలాంటి మనసు

## నెక్కొండ ఎస్సై మహేందర్ మానవత్వం సమాజానికి ఆదర్శం



**నెక్కొండ, 19 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

ఖాకీ యూనిఫాం అంటే కఠినత్వం, చట్టపరమైన కట్టుబాటు మాత్రమే అన్న భావనకు భిన్నంగాఅవసరమైన వేళ తండ్రిలాంటి మనసుతో ఆదుకునే మానవత్వం కూడా పోలీసు సేవలో అంతర్భాగమేనని నెక్కొండ ఎస్సై మహేందర్ తన కార్యాచరణతో నిరూపించారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్ద కొర్పోలు గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు ఆరు నెలల క్రితం తల్లిదండ్రులను కోల్పోయి నిలువనీడలేని పరిస్థితిలోకి జారిపోయారు. జీవనాధారం లేక, రేపటి భవిష్యత్తుపై అనిశ్చితి కమ్ముకున్న వేళ వారి దైన్యస్థితి పత్రికల ద్వారా తెలిసిన వెంటనే ఎస్సై మహేందర్ గారు స్పందించారు. "చట్టాన్ని కాపాడడమే కాదు, జీవితాలను నిలబెట్టడమూ మా బాధ్యతే" అన్న భావనతో ముందుకు వచ్చిసొంత డబ్బులతో ఆ పిల్లలకు రెండు గదుల ఇల్లు నిర్మించేందుకు నిర్ణయించారు. ఇల్లు కేవలం ఇటుకలుసిమెంటుతో నిలబడే కట్టడం మాత్రమే కాదు; అది భద్రత, ఆశ, ఆత్మవిశ్వాసం. ఆ భావనకే ప్రతీకగా, నిర్మాణానికి తొలి అడుగుగా ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. ఆ క్షణం గ్రామస్తుల హృదయాల్లో ఆశ వెలిగించిన క్షణంగా నిలిచింది. పిల్లల చదువు, భవిష్యత్తు పట్ల భరోసా కల్పిస్తూ, వారు ఒంటరివాళ్లు కాదని చెప్పిన ఆ చేతులునిజమైన మానవత్వానికి చిరునామాగా మారాయి. ఈ ఘటన గ్రామమంతా చర్చకు దారి తీసింది. "ఖాకీ వెనుక కఠినత్వమే కాదు, కరుణ కూడా ఉంది" అన్న సందేశం ప్రజల్లో బలంగా నాటుకుంది. పోలీసు అంటే భయం కాదుఅవసరమైన వేళ అండగా నిలిచే భరోసా అని మరోసారి రుజువైంది. వ్యక్తిగత స్వార్థం లేకుండా, ప్రచారం ఆశించకుండా చేసిన ఈ సేవ గ్రామస్తుల ప్రశంసలతో పాటు సమాజానికి ఒక విలువైన పాఠంగా నిలిచింది. ఇలాంటి సేవాభావమే సమాజానికి నిజమైన భరోసా. చట్టాన్ని కాపాడే చేతులే, కన్నీళ్లు తుడిచే చేతులుగా మారినప్పుడుసమాజం మరింత సురక్షితంగా, మానవీయంగా మారుతుంది.

# మేడారంలో గద్దెల ప్రాంగణ ప్రారంభం విజయవంతం : మంత్రి సీతక్క




**మేడారం, 19 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

మేడారంలోని హరిత హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, సమ్మక్కసారలమ్మ గద్దెల ప్రాంగణ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గద్దెల ప్రాంగణ ప్రారంభంతో ఒక కీలక దశ ముగిసిందని పేర్కొన్న మంత్రి, ఈ బుధవారం జరగనున్న మండే మెలిగే పండుగ నుంచి నిండు పండగ వరకు కూడా ఇదే ఉత్సాహంతో కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సమ్మక్కసారలమ్మ తల్లుల కీర్తిని ప్రపంచానికి చాటేలా విస్తృత కవరేజ్ అందించిన మీడియా సోదరులందరికీ ధన్యవాదాలు తెలిపారు. మేడారంలోనే క్యాబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి విజయవంతం చేసిన అధికారులను అభినందించిన మంత్రి, సాధారణంగా హైదరాబాద్‌లో జరిగే క్యాబినెట్ సమావేశాన్ని అడవిలోకి తీసుకొచ్చి నిర్వహించడం ప్రత్యేకమని అన్నారు. కేవలం సమావేశమే కాకుండా సీఎం కుటుంబం, మంత్రుల కుటుంబాలు కూడా ఇక్కడే రాత్రి బస చేయడం చారిత్రాత్మకమని తెలిపారు. రెండు రోజులపాటు యావత్ క్యాబినెట్ మేడారంలోనే ఉండి, క్యాబినెట్ సమావేశాన్ని ఇక్కడే నిర్వహించి పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్రకటించడం ములుగు జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. క్యాబినెట్ సమావేశం, సీఎం పర్యటనలను విజయవంతం చేసిన అధికార యంత్రాంగానికిఅటెండర్ నుంచి చీఫ్ సెక్రటరీ వరకు, హోంగార్డుల నుంచి డీజీపీ వరకుకష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. నిన్న క్యాబినెట్ సమావేశం, నేడు గద్దెల ప్రాంగణ ప్రారంభోత్సవం, సీఎంమంత్రుల దర్శనాల సందర్భంగా ఎక్కడా చిన్న లోపం లేకుండా కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా అధికార యంత్రాంగాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలందరికీ ధన్యవాదాలు తెలిపారు. సమ్మక్కసారలమ్మ కీర్తి, స్ఫూర్తిని మనసుల్లో నింపుకొని మహిళలు మరిన్ని విజయాలు సాధించాలనే లక్ష్యంతో సీఎంతో పాటు పెద్ద ఎత్తున మహిళలకు దర్శనాలు కల్పించినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు.

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

# ఫిబ్రవరి 2627 తేదీలలో కాకతీయ విశ్వవిద్యాలయంలో జాతీయ

**హన్మకొండ, 19 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

వికసిత్ భారత్ లక్ష్యాలు, సుస్థిర అభివృద్ధి అంశాలపై ఫిబ్రవరి 2627 తేదీలలో కాకతీయ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సదస్సు నిర్వహణకు సంబంధించిన సన్నాహక కమిటీ సమావేశం సోమవారం అర్థశాస్త్ర విభాగంలో ఆచార్య బి. సురేశ్ లాల్ (డీన్, సోషల్ సైన్స్ అండ్ ఆర్ట్స్) అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సోషల్ సైన్స్, ఆర్ట్స్ శాఖల అధిపతులు మాట్లాడుతూ గోల్డెన్ జూబ్లీ వేడుకలలో భాగంగా విశ్వవిద్యాలయ చరిత్రను తిరిగి రాసేలా విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు ఈ సదస్సులో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు జాతీయ సదస్సుకు దాదాపు 50 అబ్స్ట్రాక్ట్ పేపర్లు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అబ్స్ట్రాక్ట్ పేపర్ సమర్పణ గడువును ఈ నెల 27 వరకు పొడిగించినట్లు వెల్లడిస్తూ, సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ




కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ ఆర్. మేఘన, డాక్టర్ బి. రాధికా రాణి, డాక్టర్ ఎం. స్వర్ణలత, డాక్టర్ సంగని మల్లేశ్వర్, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్, డాక్టర్ సంకినేని వెంకటయ్య, డాక్టర్ టి. రాజ్ కుమార్, డాక్టర్ ఎం. లింగయ్య, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికతతో మేడారం మహా జాతర

### ఇక భక్తులు తప్పిపోతారనే ఆందోళన లేదు

**మేడారం, జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఈసారి అత్యంత వైభవంగా, ఆధునిక సాంకేతికతతో నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. కోట్లాది మంది భక్తులు హాజరయ్యే ఈ మహా జాతరను సురక్షితంగా, క్రమబద్ధంగా నిర్వహించడమే లక్ష్యంగా ప్రభుత్వం 'మేడారం 2.0' కాన్సెప్ట్‌ను అమలు చేస్తోంది. జాతర నిర్వహణ బాధ్యతలను మంత్రి సీతక్క స్వయంగా పర్యవేక్షిస్తూ అన్ని శాఖలను సమన్వయం చేస్తున్నారు. జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతర నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించి, మేడారంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా జాతర ప్రాంతమంతటా రియల్‌టైమ్ పర్యవేక్షణ కొనసాగనుంది. జాతరలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం 'టీజీ-క్వెస్ట్' పేరుతో ఏఐ ఆధారిత డ్రోన్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. సుమారు 30 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన అటవీ ప్రాంతం, జంపన్నవాగు, ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాలపై ఈ డ్రోన్లు నిరంతరం నిఘా ఉంచనున్నాయి. అలాగే హీలియం బెలూన్లకు అమర్చిన పాన్-టిల్ట్-జూమ్ కెమెరాల ద్వారా ఎత్తు నుంచి జనసాంద్రతను విశ్లేషించి, తొక్కిసలాటకు అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించేలా ఏర్పాట్లు చేశారు. ఈ జాతరలో దాదాపు 13 వేల మంది పోలీస్ సిబ్బంది ఆధునిక సాంకేతిక పర్యవేక్షణలో విధులు నిర్వహించనున్నారు. భారీగా భక్తులు వచ్చే నేపథ్యంలో గత జాతరల్లో ఎదురైన సమస్యలను దృష్టిలో పెట్టుకుని, ఈసారి 'జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్' వ్యవస్థను అమలు చేస్తున్నారు. వొడాఫోన్-ఐడియా సహకారంతో అమలులోకి వస్తున్న ఈ విధానం ద్వారా తప్పిపోయిన వారి వివరాలను వేగంగా గుర్తించే అవకాశం ఉంటుంది. పస్రా, తాడ్వాయి మార్గాల్లోని కౌంటర్ల వద్ద వృద్ధులు, పిల్లల వివరాలను నమోదు చేసి వారికి క్యూఆర్ కోడ్ గల జియోట్యాగ్‌లను కట్టనున్నారు. ఎవరైనా దారి తప్పినట్లయితే ఆ ట్యాగ్‌ను స్కాన్ చేయగానే వారి పూర్తి వివరాలు లభించేలా ఈ వ్యవస్థ రూపొందించారు. శబరిమలలో విజయవంతంగా అమలైన ఈ విధానాన్ని మేడారం జాతరలో తొలిసారిగా ప్రవేశపెడుతున్నారు. అదేవిధంగా జాతరలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా 12 క్రైమ్ బృందాలను ఏర్పాటు చేశారు. తెలుగు, ఇంగ్లీష్‌తో పాటు హిందీ, తమిళ భాషల్లోనూ వివరాల నమోదుకు అవకాశం కల్పించారు. ఆసుపత్రులు, పార్కింగ్ ప్రాంగణాల్లో ఫేస్ రికగ్నిషన్ సాంకేతికత ద్వారా పాత నేరస్థుల గుర్తింపు, అనుమానాస్పద వస్తువులను గుర్తించే రియల్‌టైమ్ అలర్ట్ సిస్టమ్‌ను కూడా సిద్ధం చేశారు. మొత్తంగా ఆధునిక సాంకేతికత, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు, సమన్వయంతో కూడిన ఏర్పాట్లతో ఈసారి మేడారం మహా జాతరను భక్తులకు సురక్షితంగా, సాఫీగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది.



## కబడ్డీ మన దేశ వారసత్వానికి గర్వకారణమైన క్రీడ : అరవింద లింబావలి



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

కబడ్డీ మన దేశ వారసత్వానికి గర్వకారణమైన క్రీడ అని, నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడం సంతోషకరమైన విషయమని మాజీ మంత్రి అరవింద్ లింబావలి అభిప్రాయపడ్డారు. మహాదేవపుర నియోజకవర్గంలోని చన్నసంద్ర ప్రభుత్వ పాఠశాల మైదానంలో చాన్ సిటీ స్పోర్ట్స్ క్లబ్ నిర్వహించిన బాలురు మరియు బాలికల కబడ్డీ టోర్నమెంట్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కబడ్డీ వినోదం కోసం మాత్రమే కాకుండా శారీరక బలం, చురుకుదనం, సాంకేతికత, ఓర్పు మరియు జట్టు స్ఫూర్తిని అభివృద్ధి చేసే అద్భుతమైన క్రీడ అని అన్నారు. ముఖ్యంగా యువ అథ్లెట్లలో క్రమశిక్షణ, ధైర్యం మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కబడ్డీ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. "ఇది ఆరోగ్య దృక్పథం నుండి శరీరాన్ని బలంగా ఉంచే మరియు గ్రామీణ ప్రతిభను వెలికితీసే క్రీడ" అని ఆయన అన్నారు. టోర్నమెంట్ తర్వాత, విజేత జట్లకు బహుమతులు పంపిణీ చేశారు మరియు అన్ని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు హెచ్.ఎస్. పిల్లప్ప, నాయకులు చన్నసంద్ర చంద్రశేఖర్, కృష్ణమూర్తి, మధు, లక్ష్మీనారాయణ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## పరిశోధన పర్యవేక్షకులుగా నియమితులైన పింగిళి కళాశాల అధ్యాపకుడికి సన్మానం



**హన్మకొండ, 19 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ & పీజీ (అటానమస్) కళాశాల కామర్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. పి. రాజిరెడ్డి పరిశోధన పర్యవేక్షకులుగా కాకతీయ విశ్వవిద్యాలయం నుండి నియమితులైన సందర్భంగా, కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో అభినందనసన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. రాజిరెడ్డికి శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ, వాణిజ్య శాస్త్ర విభాగంలో పరిశోధన పర్యవేక్షకులుగా కళాశాల అధ్యాపకుడి నియామకం గర్వకారణమని అన్నారు. అత్యున్నత బోధనా ప్రమాణాలు, పరిశోధనా నాణ్యత కలిగిన పింగిళి కళాశాలకు పరిశోధనా కేంద్రంగా గుర్తింపు రావడం సంస్థకు మరింత ప్రతిష్ఠను తీసుకువస్తుందని పేర్కొన్నారు. డా. పి. రాజిరెడ్డి మాట్లాడుతూ, తనకు పరిశోధన పర్యవేక్షకులుగా అవకాశం కల్పించిన కళాశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన ఐఏఎస్‌కు, కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డికి, జాయింట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ రాజేందర్ సింగ్, ప్రొఫెసర్ బాల భాస్కర్‌కు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రానికి, కామర్స్ డీన్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్‌కు, అలాగే పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి, స్టాఫ్ క్లబ్, బోధనబోధనేతర సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. సుహాసిని, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా. అరుణ, అధ్యాపకులు డా. శ్రీలత, డా. లకన్ సింగ్, డా. సామ్యూల్ ప్రవీణ్ కుమార్, రత్నమాల, డా. సారంగపాణి, పి.డి. సుజాత, మధు, డా. రాజు, డా. సుమలతతో పాటు వివిధ విభాగాల అధిపతులు, బోధనబోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ ట్రైబల్ ఈమార్కెట్ కియాస్క్‌కు పేటెంట్ పొందిన ఆచార్య డా. బి. సురేష్ లాల్

**హన్మకొండ, 19 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగ ఆచార్యులు, విభాగాధిపతి, సోషల్ సైన్సెస్ విభాగాల డీన్, ఆర్ట్స్ విభాగాల ఇన్‌చార్జ్ డీన్, దూరవిద్య కేంద్ర సంచాలకులుగా సేవలందిస్తున్న ఆచార్యులు డా. బి. సురేష్ లాల్ మరో విశిష్ట ఘనతను తమ ఖాతాలో వేసుకున్నారు. ఆయన రూపొందించిన "స్మార్ట్ ట్రైబల్ ఈమార్కెట్ కియాస్క్" అనే వినూత్న ఆవిష్కరణకు పేటెంట్ మంజూరైంది. ఈ పేటెంట్‌ను కంప్ట్రోలర్ జనరల్ ఆఫ్ పేటెంట్స్ అండ్ ట్రేడ్ మార్క్స్, ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఆఫీస్, యునైటెడ్ కింగ్‌డమ్ నుండి మంజూరు చేసినట్లు ఆచార్య డా. సురేష్ లాల్ తెలిపారు. గిరిజన ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలను విస్తరించడమే లక్ష్యంగా ఈ కియాస్క్ రూపకల్పన చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంతో పాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య డా. బి. సురేష్ లాల్‌ను హృదయపూర్వకంగా అభినందించారు. ఈ పేటెంట్ సాధనతో కాకతీయ విశ్వవిద్యాలయ ప్రతిష్ఠ అంతర్జాతీయ స్థాయిలో మరింత పెరిగిందని వారు ప్రశంసించారు.

## మాతృశిశు మరణాల నివారణే లక్ష్యం: డా. సాంబశివరావు

**వరంగల్, 19 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**




జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. సాంబశివరావు గారి అధ్యక్షతన నేడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో హై రిస్క్ ప్రెగ్నెన్సీపై ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణను తెలంగాణ రాష్ట్ర ఆర్మాన్ టీం ద్వారా అందించారు. ఈ సందర్భంగా డా. బి. సాంబశివరావు మాట్లాడుతూ హై రిస్క్ గర్భధారణకు సంబంధించిన లక్షణాలుగా అధిక రక్తపోటు, మధుమేహం, గర్భాశయ సమస్యలు, బహుళ శిశువుల గర్భధారణ, గత గర్భధారణలో సమస్యలు, గర్భాశయ స్రావం, తీవ్రమైన తలనొప్పి, ప్రీ ఎక్లాంప్సియా, తీవ్రమైన కడుపు నొప్పి, గర్భంలోని శిశువు కదలికలు తగ్గడం వంటి అంశాలు ఉంటాయని తెలిపారు. ఈ లక్షణాలు ఉన్న గర్భిణులను తొలిదశలోనే గుర్తించి, వారి జీవనశైలిలో మార్పులు తీసుకురావాలని, ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించాలని సూచించారు. అవసరమైతే వైద్య నిపుణులు, నియోనాటలజిస్టుల సహాయంతో చికిత్సలు అందించాలని, సరియైన మందులు తీసుకోవడం, పిండ సంరక్షణ పద్ధతులు పాటించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు అన్న తేడా లేకుండా మహిళల్లో, ముఖ్యంగా గర్భిణుల్లో రక్తహీనత సమస్య అధికంగా ఉందని, దీనివల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితిని నివారించేందుకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి తగిన శిక్షణ అందించి, గర్భిణులకు అందించాల్సిన సేవలపై సంపూర్ణ అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వివరించారు. అనంతరం ఆర్మాన్ టీం కన్సల్టెంట్ డా. సంతోషిని హై రిస్క్ ప్రెగ్నెన్సీ అంశాలపై పిపిటి ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ అధికారి డా. ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ, మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకుండా గర్భవతి అయిన వెంటనే సరైన సలహాలు, పరీక్షలు, చికిత్సలు అందించి సాధారణ ప్రసవం జరిగేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్, పబ్లిక్ హెల్త్ నర్సులు మనోజ్, నాగరాజు, ఆరోగ్య కార్యకర్తలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## వినూత్న ఆవిష్కరణకు పేటెంట్ పొందిన ఆచార్య బి. సురేష్ లాల్



**హన్మకొండ, 19 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగ ఆచార్యులు, విభాగాధిపతి, సోషల్ సైన్సెస్ విభాగాల డీన్, ఆర్ట్స్ విభాగాల ఇంచార్జ్ డీన్, దూర విద్య కేంద్ర సంచాలకులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆచార్య బి. సురేష్ లాల్ మరో విశిష్ట ఘనత సాధించారు. ఆయన రూపొందించిన "ఇంటరాక్టివ్ ఎకనామిక్ ఎడ్యుకేషన్ కియోస్క్" అనే వినూత్న ఆవిష్కరణకు పేటెంట్ మంజూరైంది. ఈ ఆవిష్కరణకు సంబంధించి భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయం నుంచి "సర్టిఫికేట్ ఆఫ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ డిజైన్" జారీ అయినట్లు ఆచార్య సురేష్ లాల్ వెల్లడించారు. అర్థశాస్త్ర విద్యను సులభంగా, అనుభవాత్మకంగా బోధించేందుకు ఈ కియోస్క్ ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, బోధనాబోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య సురేష్ లాల్‌ను అభినందించారు. ఈ పేటెంట్ సాధనతో విశ్వవిద్యాలయ ప్రతిష్ఠ జాతీయ స్థాయిలో మరింత పెరిగిందని వారు ప్రశంసించారు.

# పోలీస్‌రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో భీమారం వద్ద 'అరైవ్ - అలైవ్' కార్యక్రమం






**హన్మకొండ, 19 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

బ్లాక్ స్పాట్ వద్ద ప్రజల్లో చైతన్యం భావోద్వేగంగా మారిన వాతావరణం రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అండ్ అలైవ్ " రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమారం బ్లాక్ స్పాట్ వద్ద, రాధిక హాస్పిటల్ సమీపంలో విస్తృత స్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతంలోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాలని అధికారులు ఉద్దేశించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ ఏసీపీ పి. నర్సింహరావు, ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సురేష్ రెడ్డి, డిటీఓ వేణు గోపాల్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రావ్య, కేయూసి ఇన్‌స్పెక్టర్ ఎస్. రవి కుమార్, హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతా రెడ్డి, ఎస్ఐలు బి. విజయ్ కుమార్, ఫసియోద్దిన్లతో పాటు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలైన ఓవర్ స్పీడ్, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, రాంగ్ రూట్‌లో ప్రయాణం వంటి అంశాలపై ప్రజలకు వివరంగా అవగాహన కల్పించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను చాలా వరకు తగ్గించవచ్చని స్పష్టం చేశారు. వాహనాలకు సంబంధించిన అన్ని రకాల అనుమతులు, డాక్యుమెంట్లు, బీమా తప్పనిసరిగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు బీమా లేకపోతే బాధిత కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని తెలిపారు. మైనార్లకు వాహనాలు ఇవ్వడం చట్టవిరుద్ధమని, అలా ఇచ్చి ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ కంపెనీలు బాధ్యత వహించవని, ఆ సందర్భంలో తల్లిదండ్రులనే నేరస్తులుగా పరిగణించే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఈ అవగాహన సదస్సులో రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు కూడా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తమ కుటుంబ సభ్యులను ఎలా కోల్పోయారో, ఆ ప్రమాదం తమ జీవితాలను ఎలా మార్చేసిందో వారు వివరించగా వాతావరణం భావోద్వేగంగా మారింది. వారి మాటలు విన్న విద్యార్థులు, వాహనదారుల్లో రోడ్డు భద్రతపై మరింత బాధ్యతాభావం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, నాలుగు చక్రాల వాహనదారులు కలిపి సుమారు 200 మంది పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాలనే సంకల్పంతో కార్యక్రమం ముగిసింది. "సురక్షితంగా ప్రయాణించండి సజీవంగా గమ్యానికి చేరుకోండి" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ప్రజల్లో బలంగా నాటింది.

# నర్సంపేట పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా ముస్కా శ్రీనివాస్ బాధ్యతలు

**సీపీ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఇన్‌స్పెక్టర్**

**వరంగల్, 19 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

నర్సంపేట పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ముస్కా శ్రీనివాస్ సోమవారం హనుమకొండలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్లో పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీకి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ నూతన ఇన్‌స్పెక్టర్‌కు పలు కీలక సూచనలు చేశారు. పోలీసుల పట్ల ప్రజల్లో నమ్మకం, గౌరవం పెరిగేలా విధులు నిర్వహించాలని, ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి నిష్పక్షపాతంగా విచారణ జరపాలని సూచించారు. చట్టం ముందు అందరూ సమానమే అనే భావన ప్రజల్లో బలపడేలా పనిచేయాలని, న్యాయం తప్పకుండా జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాల్సిన బాధ్యత పోలీసులదేనని సీపీ పేర్కొన్నారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ సమస్యలను తెలుసుకోవాలని, చిన్నచిన్న వివాదాలు పెద్ద సమస్యలుగా మారకుండా ముందస్తుగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, బాలలు, వృద్ధుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేరాల నివారణే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. ప్రజా సేవే ప్రధాన ధ్యేయంగా పనిచేసే పోలీస్ వ్యవస్థ సమాజంలో శాంతి, సురక్షిత వాతావరణానికి పునాది అవుతుందని ఆయన అన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఇన్‌స్పెక్టర్ ముస్కా శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఇచ్చిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తానని, నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా పని చేస్తూ, సమస్యల పరిష్కారానికి చట్టపరమైన మార్గాల్లో న్యాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ మర్యాదపూర్వక భేటీతో నర్సంపేట ప్రాంతంలో ప్రజా భద్రత, ప్రజలతో పోలీసుల మధ్య నమ్మకం మరింత బలపడుతుందనే విశ్వాసాన్ని అధికారులు వ్యక్తం చేశారు.



# జాతీయస్థాయి 'ఇన్స్పైర్‌మనాక్'కు వరంగల్ విద్యార్థుల ఎంపిక

**వినూత్న ఆవిష్కరణలతో జాతీయ వేదికపైకి మన జిల్లా చిన్నారి శాస్త్రవేత్తలు కలెక్టర్ సత్యశారద అభినందనలు**



**వరంగల్, 19 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

మన వరంగల్ జిల్లాకు చెందిన విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలు, సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు, ఆవిష్కరణలతో జాతీయస్థాయిలో ప్రతిభను చాటేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల కామారెడ్డిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇన్స్పైర్‌మనాక్ అవార్డ్స్ ప్రాజెక్టుల ప్రదర్శన పోటీలో వరంగల్ జిల్లా నుంచి ఎంపికైన 16 ప్రాజెక్టుల్లో నాలుగు ప్రాజెక్టులు ఉత్తమంగా నిలిచి, త్వరలో ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి ఇన్స్పైర్‌మనాక్ ప్రాజెక్టుల ప్రదర్శన పోటీకి అర్హత సాధించాయి. జాతీయస్థాయికి ఎంపికైన విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద విద్యార్థులు, వారి గైడ్ టీచర్లు, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, క్వాలిటీ కోఆర్డినేటర్ సుజన్ తేజ, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడులను తన కార్యాలయానికి ఆహ్వానించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆవిష్కరణల వెనుక ఉన్న ఆలోచనలు, వాటి ఉపయోగాలను కలెక్టర్‌కు వివరించగా, చిన్న వయసులోనే సమాజ సమస్యలను గుర్తించి పరిష్కారాలు రూపొందించడం అభినందనీయమని ఆమె ప్రశంసించారు. భవిష్యత్తులో ఈ విద్యార్థులు దేశానికి ఉపయోగపడే శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షిస్తూ గైడ్ టీచర్ల కృషిని కూడా కొనియాడారు. జాతీయస్థాయికి ఎంపికైన ఆవిష్కరణల్లో పర్వతగిరి మండలం రోళ్లకల్ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థి యం. సాయిరాం రూపొందించిన "కలరింగ్ రోలర్ టు కలర్ ద సీలింగ్" ప్రాజెక్టు ఒకటి. ఉపాధ్యాయుడు పి. సురేష్ బాబు మార్గనిర్దేశంలో రూపొందించిన ఈ పరికరం ద్వారా నేలపై నుంచే సీలింగ్‌కు రంగు వేసే అవకాశం ఉండటంతో పాటు, ముఖంపై రంగు పడకుండా ప్రత్యేక కంటైనర్, సిరంజీ విధానం అమర్చారు. అలాగే జడ్పీహెచ్ఎస్ బుధరావుపేటకు చెందిన విద్యార్థిని ఎస్.కే. రబియా, ఉపాధ్యాయుడు జి. సారంగపాణి మార్గనిర్దేశంలో రూపొందించిన "పోర్టబుల్ హార్వెస్ట్ సీడ్స్ డ్రయర్" ప్రాజెక్టు రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోంది. పంట కోసిన వెంటనే ఈ యంత్రంలో వేస్తే రెండు నిమిషాల్లో తేమ శాతం 14 శాతం వరకు తగ్గేలా రూపొందించడంతో రోడ్లపై ఆరబెట్టే సమయంలో జరిగే ప్రమాదాలు, అకాల వర్షాల నష్టాలను నివారించవచ్చు. ఆరెపల్లి ఎన్ఎస్ఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కే. నిత్యశ్రీ, ఉపాధ్యాయుడు కె. శ్రీనివాస్ మార్గనిర్దేశంలో రూపొందించిన "డొమెస్టిక్ లెఫ్ట్ ఓవర్ ఫుడ్ కన్సంప్షన్ ఇన్ అపార్ట్మెంట్" ప్రాజెక్టు ఐఓటీ ఆధారితంగా పనిచేస్తుంది. అపార్ట్మెంట్‌లలో మిగిలిపోయిన ఆహారం అవసరమైన వారికి అందేలా బటన్ నొక్కగానే నోటిఫికేషన్ వెళ్లే విధంగా ఈ పరికరాన్ని రూపొందించారు. ఠాగూర్ విద్యా మందిర్‌కు చెందిన విద్యార్థిని ఎన్. అంజలి, ఉపాధ్యాయుడు పి. సందీప్ మార్గనిర్దేశంలో రూపొందించిన "పెడల్ ఆపరేటెడ్ హాక్సా మిషన్" విద్యుత్ అవసరం లేకుండా మానవ శక్తితో పనిచేస్తుంది. లోహం, కలప, ప్లాస్టిక్‌ను కత్తిరించేలా రూపొందించిన ఈ యంత్రం పర్యావరణ హితంగా ఉండటంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. వరంగల్ జిల్లా విద్యార్థుల మేధస్సు నుంచి పుట్టిన ఈ ఆవిష్కరణలు జాతీయస్థాయిలో జిల్లాకు మంచి గుర్తింపు తీసుకువస్తాయని విద్యాశాఖ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఈ విజయం మరెందరో విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# ఆకాంక్షల పాలన బీఆర్ఎస్‌ది రాక్షస పాలన కాంగ్రెస్‌ది

**సీఎం వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలి: వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో బీఆర్ఎస్ ఫిర్యాదు**



**హన్మకొండ, 19 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

సోమవారం సాయంత్రం సీపీఐ శతాబ్ది బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు హనుమకొండలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ను ఆశ్రయించారు. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం సాయంత్రం పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను కలిసి ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి, రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, నాయకులు నరెడ్ల శ్రీధర్, పులి రజినీకాంత్, కొడకండ్ల సదాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ ఆదివారం ఖమ్మంలో జరిగిన సీపీఐ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ 'దిమ్మెలు కూల్చాలి' అని వ్యాఖ్యానించడం యావత్ తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ 14 సంవత్సరాల పాటు అలుపెరుగని ఉద్యమం, పోరాటం చేసిందని గుర్తుచేశారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చేందుకు ప్రజలను ఏకం చేసిన ఘనత కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకే చెందుతుందని చెప్పారు. అభివృద్ధి చేసిన పార్టీపై సీఎం కక్షపూరితంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆకాంక్షల పాలన బీఆర్ఎస్‌దైతే, రాక్షస పాలన కాంగ్రెస్‌దని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజలను డైవర్ట్ చేయడం మాని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ప్రస్తుతం ప్రతీకార పాలన సాగుతోందని ఆరోపించారు. ఖమ్మం బహిరంగ సభలో సీఎం మతిభ్రమించి మాట్లాడారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ పార్టీ గద్దెలు కూలుతాయంటే కాంగ్రెస్ పార్టీ మనుగడే ఉండదని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పనితనం ఏంటో ప్రజలకు స్పష్టమవుతుందన్నారు. సమ్మక్కసారక్కలపై ప్రమాణం చేసి ఇచ్చిన హామీలను అమలు చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో 14 ఏళ్ల పాటు తెలంగాణ ఉద్యమాన్ని కొనసాగించామని తెలిపారు. ఉద్యమ పార్టీ గద్దెలు కూలగొట్టమని కాంగ్రెస్ నాయకులు ప్రజలను రెచ్చగొడుతున్నారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గానికీ మేలు జరగలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ శతాబ్ది సభలో సీఎం చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో ఉద్రిక్తతకు దారితీసేలా ఉన్నాయని పేర్కొంటూ, వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

# డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసుల్లో 53 మంది పట్టివేత

**ఇద్దరికి జైలు, 51 మందికి రూ.47,700 జరిమానా**

**వరంగల్, జనవరి 19 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ అండ్ డ్రైవ్‌పై చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 53 మంది వ్యక్తులు పట్టుబడ్డారు. గౌరవ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్, అడిషనల్ డీసీపీ ఆర్. ప్రభాకర్ రావు, ఏసీపీ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో పట్టుబడిన 53 మందిని గౌరవ మేజిస్ట్రేట్ కె. లక్ష్మీనారాయణ ఎదుట హాజరుపరచగా భూపర్తి ఆనంద్ (డాక్టర్స్ కాలనీ, వరంగల్), భూక్య రాజు (వరంగల్) అనే ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష విధించి హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు. మిగిలిన 51 మంది నిందితులకు మొత్తం రూ.47,700 జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన 8 మంది వ్యక్తులను కూడా కోర్టులో హాజరుపరచగా వారికి రూ.5,400 జరిమానా విధించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు మరింత కఠినంగా కొనసాగుతాయని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. ఈ వివరాలను వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. సుజాత తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం.. హరీశ్ రావుకు నోటీసులు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తునకు ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో రేపు (మంగళవారం) ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్‌లోని పోలీస్ స్టేషన్‌కు విచారణ నిమిత్తం హాజరు కావాలని సిట్ హరీశ్ రావుకు ఇచ్చిన నోటీసుల్లో పేర్కొంది. మాజీ మంత్రి ప్రస్తుతం సిద్దిపేట పర్యటనలో ఉన్నారు. ఆయన ఇంట్లో లేని సమయంలో సిట్ ఈ నోటీసులు ఇచ్చింది. ఈ కేసులో ఇప్పటికే పలువురికి నోటీసులు ఇచ్చిన దర్యాప్తు బృందం వారిని విచారించింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ప్రజల ప్రాణాలే ప్రథమం

**రోడ్డుపై గుంతలు పూడ్చిన మహబూబాబాద్ పోలీసులు**




**మహబూబాబాద్, 19 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజల భద్రతే ధ్యేయంగా పనిచేస్తూ మహబూబాబాద్ పోలీసులు మానవత్వానికి అద్దం పట్టారు. రోడ్డుపై ఏర్పడిన ప్రమాదకర గుంతల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గమనించిన పోలీసులు, ఇది తమ పరిధి కాదని పక్కకు నిలబడకుండా స్వయంగా ముందుకు వచ్చారు. మహబూబాబాద్ పోలీస్ కు చెందిన డిఎస్పి తిరుపతి, మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కొరివి ఎస్ఐ గంద్రతి సతీష్ కలిసి స్వయంగా రోడ్డుపైకి దిగి గుంతలను మట్టితో పూడ్చారు. ఎలాంటి యంత్రాలు లేకుండా, అధికారిక ఆదేశాల కోసం ఎదురు చూడకుండానే ప్రజల ప్రాణాల రక్షణే లక్ష్యంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఖాకీ యూనిఫాం అంటే కేవలం కఠినత్వం అనే భావనను ఈ ఘటన పూర్తిగా తుడిచిపెట్టింది. చట్ట పరిరక్షణతో పాటు ప్రజల పట్ల ఉన్న బాధ్యత భావం, మానవీయ కోణం కూడా పోలీస్ వ్యవస్థలో అంతర్భాగమేనని మరోసారి నిరూపితమైంది. ఈ చర్యతో రోడ్డు ప్రయాణికులకు తక్షణ భద్రత కలగడమే కాకుండా, అనేక ప్రమాదాలు నివారించబడ్డాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజా సేవ అంటే మాటల్లో కాదు, అవసరమైన సమయంలో కార్యరూపంలో చూపించడమేనని మహబూబాబాద్ పోలీసులు చేసి చూపించారు. పోలీసు అంటే భయం కాదు, భరోసా అనే నమ్మకాన్ని బలపరుస్తూ మహబూబాబాద్ జిల్లాలో ఈ ఘటన ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది.

# హరీశ్ రావును రేవంత్ రెడ్డి ఎదుర్కోలేక కక్ష సాధింపు: సిట్ నోటీసులపై కేటీఆర్

**రాజకీయ వేధింపులే కాంగ్రెస్ పార్టీ ఏకైక అజెండాగా మారిపోయిందని విమర్శ**
**ఫోన్ ట్యాపింగ్ కేసును సుప్రీం కోర్టు కొట్టి వేసిందని గుర్తు చేసిన కేటీఆర్**
**హరీశ్ రావు నిలదీస్తున్నందుకే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు సిట్ నోటీసులు జారీ చేయడంపై బీఆరచవతీతీచస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. హరీశ్ రావును ఎదుర్కోలేక ఆయనపై తప్పుడు కేసులు పెట్టి నోటీసులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. రాజకీయ వేధింపులే కాంగ్రెస్ పార్టీ ఏకైక అజెండాగా మారిపోయిందని ఆయన విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి పస లేదని, అది కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యేనని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పిందని, ఆ కేసును కొట్టివేసిందని ఆయన గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుతోనే ఫోన్ ట్యాపింగ్ కేసు డ్రామా ముగిసిపోయిందని, అయినప్పటికీ మళ్లీ హరీశ్ రావుకు నోటీసులు ఇవ్వడం చూస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ స్థాయికి దిగజారిందో అర్థమవుతోందని ఆయన మండిపడ్డారు. రేవంత్ రెడ్డి బావమరిది సుజన్ రెడ్డికి బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణాన్ని బయటపెట్టినందుకే, దాని నుంచి ప్రజల దృష్టిని మళ్లించే 'డైవర్షన్ పాలిటిక్స్'కు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. హరీశ్ రావు తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు ప్రజల కష్టాల్లో తోడున్న నాయకుడని ఆయన కొనియాడారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో కానీ, క్షేత్రస్థాయిలో ప్రజల పక్షాన నిలబడటంలో కానీ ఆయన చూపిస్తున్న చొరవను చూసి రేవంత్ రెడ్డికి వణుకు పుడుతోందని ఆయన అన్నారు. అందుకే రాజకీయంగా ఎదుర్కోలేక, ఇలాంటి తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని అన్నారు. గత 24 నెలలుగా రాష్ట్ర ముఖ్యమంత్రిని, ఈ దారుణమైన పాలనను నిలదీస్తున్నందుకే హరీశ్ రావును లక్ష్యంగా చేసుకుని కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. తమకు చట్టంపై, న్యాయస్థానాలపై పూర్తి గౌరవం ఉందని, అందుకే ఏ విచారణకైనా సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. కానీ విచారణల పేరుతో, నోటీసులతో ప్రతిపక్ష గొంతు నొక్కాలని భావిస్తే అది భ్రమే అవుతుందని అన్నారు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా, ఎన్ని వేధింపులకు గురిచేసినా ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని తెలిపారు. ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని, అడుగడుగునా ప్రశ్నిస్తుంటామని అన్నారు. ఇలాంటి చౌకబారు బెదిరింపులకు తమ పార్టీ భయపడదని ఆయన స్పష్టం చేశారు.

# వైసీపీని చిత్తుగా ఓడిస్తాం: ఎంపీ అప్పలనాయుడు

**స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి ఘోర ఓటమి తప్పదన్న అప్పలనాయుడు**
**ఐదేళ్లలో జగన్ చేయలేదని 16 నెలల్లో చంద్రబాబు చేశారని వ్యాఖ్య**
**చంద్రబాబుపై వైసీపీ, బీఆరచవతీతీచస్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని మండిపాటు**

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ఏపీలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి ఘోర పరాజయం తప్పదని విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు జోస్యం చెప్పారు. వార్డ్ మెంబర్ నుంచి కార్పొరేషన్ స్థాయి వరకు కూటమి అభ్యర్థులే ఘన విజయం సాధిస్తారని, వైసీపీని చిత్తుగా ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో చేయలేని అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు కేవలం 16 నెలల్లోనే చేసి చూపించారని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు చంద్రబాబుకు రెండు కళ్లు లాంటివని, తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ ఉందని తెలిపారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయాలా? వద్దా? అనే విషయంపై పార్టీ అధిష్ఠానం తగిన నిర్ణయం తీసుకుంటుందని అప్పలనాయుడు చెప్పారు.

# వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశం**

**హన్మకొండ, 19 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**




మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా నిరంతరం చేయూతనిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకం కింద పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు, అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను వేగంగా పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. హన్మకొండలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్లతో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీతో పాటు అర్హులైన సంఘ సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మహిళా సంఘాలలో సభ్యులుగా లేని అర్హులైన మహిళలను రేషన్ కార్డుల ఆధారంగా గుర్తించాలని, పంపిణీ సమయంలో రద్దీ లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పట్టణాల్లో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాలకు మహిళా సమాఖ్యలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని, ఈ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలను పట్టణాల పరిధిలోని స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరకాల మున్సిపల్ పరిధిలో వార్డు వారీగా ఇందిరమ్మ చీరల పంపిణీకి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు రోజుల్లో చీరల పంపిణీ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్యకు సూచించారు. ప్రతి వార్డులో ఎక్కువ సంఖ్యలో సిబ్బందిని నియమించి పంపిణీ ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఆర్డీఓ మేన శ్రీను, మెప్మా పీడీ జోనా, కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్తో పాటు మెప్మా కోఆర్డినేటర్ రజిత రాణి, డీఆర్డీఏ డీపీఎంలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కేటీఆర్ లేఖ

**సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరులో జాప్యం చేస్తున్నారన్న కేటీఆర్**
**క్లస్టర్ కోసం పదేళ్లుగా పోరాడుతున్నామని వెల్లడి**
**తెలంగాణ వస్త్ర పరిశ్రమకు సిరిసిల్ల గుండెకాయ లాంటిదన్న కేటీఆర్**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరులో కేంద్ర ప్రభుత్వం కావాలనే జాప్యం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదని, తెలంగాణపై ఉద్దేశపూర్వక వివక్షేనని లేఖలో ఆయన ఆరోపించారు. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ కావాలన్న డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, దీనిపై పదేళ్లుగా నిరంతరం పోరాడుతున్నామని గుర్తు చేశారు. కేంద్ర బృందాలే అన్ని అర్హతలు ఉన్నాయని నిర్ధారించినా ఫైళ్లను పక్కన పెట్టడమేంటని ప్రశ్నించారు. సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయ లాంటిదని, ఈ ప్రాంతం 30 వేలకు పైగా పవర్ లూమ్స్‌తో వేలాది కుటుంబాల జీవనాధారమని కేటీఆర్ తెలిపారు. తక్కువ సామర్థ్యం ఉన్న ప్రాంతాలకు క్లస్టర్లు ఇచ్చి, సిరిసిల్లను విస్మరించడం ప్రాంతీయ వివక్షకు నిదర్శనమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవసరమైన భూమి, విద్యుత్, నీరు, అనుమతులు అన్నీ సిద్ధం చేసిందని గుర్తుచేశారు. 'మేక్ ఇన్ ఇండియా' అంటూ నినాదాలు ఇచ్చే కేంద్రం, నిజంగా సామర్థ్యం ఉన్న సిరిసిల్లకు మద్దతు ఇవ్వకపోవడం ద్వంద్వ నీతేనన్నారు. వచ్చే కేంద్ర బడ్జెట్‌లోనైనా సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను ప్రకటించి పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# తిరుమలలో రథసప్తమికి విస్తృత ఏర్పాట్లు

**ఈ నెల 25న రథసప్తమి**
**సూర్య భగవానుడి జన్మదినాన్ని పురస్కరించుకుని వేడుకలు**
**ఏడు వేర్వేరు వాహనాలపై విహరించనున్న వేంకటేశ్వర స్వామి**

**తిరుమల, జై భీమ్ న్యూస్**




తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక రథసప్తమి ఉత్సవాలకు టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సకల జీవకోటికి వెలుగునిచ్చే సూర్య భగవానుడి జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 25న ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఒకే రోజులో స్వామివారు ఏడు వేర్వేరు వాహనాలపై మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వడం ఈ పర్వదినం యొక్క ప్రధాన ప్రత్యేకత. అందుకే రథసప్తమిని 'అర్ధ బ్రహ్మోత్సవం'గా కూడా పిలుస్తారు. ఉత్సవాలు తెల్లవారుజామున సూర్యోదయ వేళ సూర్యప్రభ వాహన సేవతో ప్రారంభమవుతాయి. అనంతరం చిన్నశేష వాహనం, గరుడ వాహనం, హనుమంత వాహనం, కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం మీద స్వామివారు వరుసగా భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి చంద్రప్రభ వాహన సేవతో ఈ మహోత్సవం ఘనంగా ముగుస్తుంది. ఒక్కరోజులోనే స్వామివారి ఏడు వాహన సేవలను దర్శించుకునే అరుదైన అవకాశం లభించడంతో దేశవ్యాప్తంగా లక్షలాది భక్తులు తిరుమలకు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. దర్శన క్యూలైన్లను సక్రమంగా నిర్వహించడం, తాగునీటి సరఫరా, అన్నప్రసాదాల పంపిణీ, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. రథసప్తమి వేడుకలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

# స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో సీఎం చంద్రబాబు బృందం భేటీ

**ఏపీకి స్విస్ పెట్టుబడులను ఆకర్షించడంపై ప్రధానంగా చర్చ**
**టెక్నాలజీ, ఫార్మా రంగాల్లో భాగస్వామ్యానికి ఆహ్వానం**
**విద్యా సంస్థల మధ్య సహకారంపైనా కీలక చర్చలు**
**ఇండియా-EFTA ఒప్పందంతో ఏపీకి ప్రయోజనమని లోకేశ్ ధీమా**




**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్?కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో సీఎం చంద్రబాబు బృందం స్విట్జర్లాండ్ కు తరలివెళ్లింది. ఈ క్రమంలో వారు స్విట్జర్లాండ్?లో భారత రాయబారి మృదుల్ కుమార్?తో జ్యూరిచ్?లో సమావేశమయ్యారు. దీనిపై లోకేశ్ ట్వీట్ చేశారు. ఏపీ–స్విట్జర్లాండ్ మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడం, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు స్విస్ కంపెనీలను ప్రోత్సహించడంపై ఈ భేటీలో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు లోకేశ్ తెలిపారు. టెక్నాలజీ, మాన్యుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రానిక్స్, ఫార్మా, రైల్వే, ఆర్ అండ్ డీ, ఇన్నోవేషన్ వంటి కీలక రంగాల్లో స్విస్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు గల అవకాశాలను ఈ సందర్భంగా లోకేశ్ వివరించారు. పారిశ్రామిక రంగంతో పాటు విద్యా రంగంలోనూ సహకారంపై చర్చించారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఫార్మా, వైద్య పరికరాలు, స్టార్టప్?ల రంగాల్లో స్విట్జర్లాండ్?లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలతో ఏపీలోని విద్యా సంస్థల భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారించారు. దీని ద్వారా ఏపీకి చెందిన నిపుణులు, విద్యార్థులు, తెలుగు ప్రవాసులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవలే కుదిరిన ఇండియా–జుఖీూా (ట్రేడ్ అండ్ ఎకనామిక్ పార్ట్?నర్?షిప్ అగ్రిమెంట్) ఒప్పందం ఆంధ్రప్రదేశ్?లో పెట్టుబడులు, ఉద్యోగాలు, ఆవిష్కరణల పరంగా ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభిస్తుందని మంత్రి లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం ఏపీకి స్విస్ పెట్టుబడులు రావడానికి మార్గాన్ని సుగమం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# మేడారం జాతరకు ఏఐ సొబగులు

**మేడారం, జై భీమ్ న్యూస్**

దక్షిణ భారత కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతర ఈసారి ఆధునిక సాంకేతిక హంగులతో జరగనుంది. ఈ నెల 28 నుంచి 31 వరకు జరిగే ఈ చారిత్రక ఘట్టానికి తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ మునుపెన్నడూ లేనివిధంగా కృత్రిమ మేధ ఆధారిత భద్రతా ఏర్పాట్లు చేస్తున్నాయి. జాతర ఏర్పాట్లపై సీఎం రేవంత్ రెడ్డి నిన్న? ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, కమాండ్ కంట్రోల్ సెంటర్?ను ప్రారంభించారు. ఈ సందర్భంగా భద్రతా వ్యవస్థ పనితీరును పరిశీలించారు. జాతర భద్రత కోసం 'మేడారం 2.0' పేరుతో అత్యాధునిక సాంకేతికతను ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా 'టీజీ–క్వెస్ట్?' అనే ఏఐ డ్రోన్ వ్యవస్థను వినియోగిస్తున్నారు. ఇవి దాదాపు 30 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతం, జంపన్నవాగు, రద్దీ మార్గాలపై గగనతలం నుంచి నిరంతరం నిఘా ఉంచుతాయి. వీటితో పాటు ఆకాశంలో ఎగిరే హీలియం బెలూన్లకు పాన్–టిల్ట్–జూమ్ కెమెరాలను అమర్చారు. ఇవి అత్యంత ఎత్తు నుంచి జనసమూహాన్ని విశ్లేషించి, తొక్కిసలాట జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి కంట్రోల్ రూమ్?ను అప్రమత్తం చేస్తాయి. ఈ హైటెక్ నిఘా నీడలో సుమారు 13 వేల మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారు. గత జాతరలో వేలాది మంది తప్పిపోయిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి వొడాఫోన్–ఐడియా సహకారంతో 'జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్' విధానాన్ని అమలు చేస్తున్నారు. పస్రా, తాడ్వాయి మార్గాల్లోని కౌంటర్ల వద్ద వృద్ధులు, పిల్లల వివరాలు నమోదు చేసి, వారికి క్యూఆర్ కోడ్ ఉండే జియోట్యాగ్?ను చేతికి కడతారు. ఒకవేళ వారు తప్పిపోతే, ఈ ట్యాగ్?ను స్కాన్ చేయడం ద్వారా వారి వివరాలు సులభంగా తెలుసుకుని కుటుంబ సభ్యులకు అప్పగించవచ్చు. శబరిమలలో విజయవంతమైన ఈ విధానాన్ని ఇప్పుడు మేడారంలోనూ అమలు చేస్తున్నారు. జాతరలో నేరగాళ్లను గుర్తించేందుకు ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని కూడా వాడుతున్నారు.

# నమ్మకం లేకపోతే ఏ బంధం నిలవదు..!



వివాహ జీవితం సుఖంగా సాగాలంటే ప్రేమ, గౌరవం, నమ్మకం, క్షమ, సానుభూతి వంటి విలువలతో నిండిన అనుబంధం కావాలి. ఇందుకు సద్గురు ఇచ్చిన మార్గదర్శకాలు ఎంతో ఉపయోగపడతాయి. ఈ విలువలు జీవిత భాగస్వాముల మధ్య బంధాన్ని బలపరచడమే కాకుండా.. జీవితాన్ని సంతోషంగా జీవించడానికి ఉపయోగపడతాయి. వివాహం అనేది కేవలం ఒక సంప్రదాయ సంబంధం కాదు. సద్గురు ఏం చెబుతున్నారో తెలుసా..? వివాహం అనేది మన జీవితంలో మనకు తోడుగా ఉండే వ్యక్తిని ఎంచుకోవడమే. శారీరక, భావోద్వేగ, మానసిక, ఆర్థిక, సామాజిక అవసరాలను పూరించగల వ్యక్తి జీవిత భాగస్వామిగా ఉండాలి. ఈ బంధం నిశ్చలంగా నిలవాలంటే దానికి శ్రద్ధ అవసరం. ఏ బంధమైనా రోజురోజుకూ మారుతూ ఉంటుంది. మనం నిర్లక్ష్యం చేస్తే దూరమవుతుంది. కాబట్టి మన జీవిత భాగస్వామితో అనుబంధాన్ని ప్రేమగా, శ్రద్ధగా చూసుకోవాలి. ఒక మంచి వివాహ బంధానికి ముఖ్యమైన అంశం సంభాషణ. మనసులో ఉన్న విషయాలను బహిరంగంగా చెప్పుకోవడం ద్వారా భావోద్వేగాలు సమతుల్యతలో ఉంటాయి. ఇది ఇద్దరినీ దగ్గర చేస్తుంది. అలాగే ఒకరినొకరు గౌరవించడం కూడా ఎంతో అవసరం. వివాహం వల్ల మన వ్యక్తిత్వాన్ని కోల్పోవాల్సిన పని లేదు. ప్రతి వ్యక్తికీ తన సొంత అభిప్రాయాలు ఉంటాయి. అవి భిన్నంగా ఉన్నా.. గౌరవించాలి. ఆ గౌరవం బంధాన్ని నిలబెట్టే శక్తిగా ఉంటుంది.ఇక నమ్మకం గురించి చెప్పాలంటే.. అది లేకుండా ఎలాంటి సంబంధం నిలవదు. భర్తా భార్యల మధ్య పరస్పర నమ్మకం పెరిగేలా మాట్లాడుకోవాలి. ఒకరి నమ్మకాన్ని మరొకరు దెబ్బతీయకుండా జాగ్రత్త పడాలి. నమ్మకమే బంధాన్ని బలంగా ఉంచుతుంది. వివాహం అనగా ఒకరి ప్రపంచంలో మరొకరిని కలిపేసుకోవడం కాదు. ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా ఎదిగే అవకాశం ఉండాలి. కొన్ని విషయాల్లో స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా బంధం మరింత ఆరోగ్యంగా మారుతుంది. మానవ సంబంధాల్లో మనుషుల మధ్య అంచనాలు, అబద్ధాలు, అపార్థాలు సాధారణం. అప్పుడు క్షమించగలగడం ఎంతో అవసరం. చిన్నచిన్న సమస్యల్ని పట్టుకొని బంధాన్ని బలహీనంగా మార్చుకోవద్దు. వ్యక్తిగత లక్షణాలను అంగీకరించగలగడం ద్వారా మన హృదయంలో దయ, ప్రేమ పెరుగుతుంది. మన భాగస్వామిలో ఉన్న అసంపూర్ణతలను అంగీకరించగలగడం ద్వారా జీవితం మరింత సులభంగా సాగుతుంది. జీవిత భాగస్వామి చేసిన పనుల్ని బాధ్యతగా కాకుండా ప్రేమతో చూసుకోవాలి. మనకు చేయబడ్డ సహాయానికి కృతజ్ఞత చూపడం ద్వారా బంధం బలపడుతుంది. భార్యా భర్తలు ఒకే ఇంట్లో ఉన్నా.. కొన్ని ప్రత్యేకమైన సందర్భాలు కలిసి గడపడం అవసరం. కలిసి విహారయాత్రలు, భోజనాలు, లేదా మంచి సమయాన్ని గడపడం ద్వారా ప్రేమ మరింత పెరుగుతుంది. ఈ ప్రయాణంలో నవ్వు ఎంతో కీలకమైనది. ఒకరితో ఒకరు నవ్వుతూ మాట్లాడుకోవడం వల్ల మధ్యలో ఉండే ఒత్తిడులు పోతాయి. ఈ విధంగా సాన్నిహిత్యం పెరుగుతుంది. సద్గురు చెప్పిన ఈ సూచనలు వివాహ బంధాన్ని ప్రేమతో, శాంతితో నింపడానికి చాలా ఉపయోగపడతాయి. ఈ బంధం సాధారణంగా ఉండకూడదంటే, ఇద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకునే మనసుతో, పరస్పర గౌరవంతో, క్షమించగల స్వభావంతో జీవించాలి. ఇలాంటి విలువలు ఉన్నప్పుడు మాత్రమే ఈ అనుబంధం బలంగా మారుతుంది.

## అరటి ఆకులో భోజనం దీని వెనుక అసలు కారణం ఇదే

మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నాం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. దక్షిణాది రాష్ట్రాల్లో దాదాపు ప్రతి పండగ, వేడుకలో అరటి ఆకుల్లో భోజనం చేయడం కనిపిస్తుంది. పురాతన కాలం నుంచి అరటి ఆకులను వివిధ ఆచారాలు, వేడుకలు, రోజువారీ ఆహారంలో మనోళ్లు ఉపయోగిస్తున్నారు. మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నాం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. ఆకులు కడగడం నుంచి చివరికి తినడం, ఆకులు మడతపెట్టడం వరకు కొన్ని ఆచారాలు ఉన్నాయి. తినడానికి ముందు అరటి ఆకుపై నీళ్లు చల్లడం శతాబ్దాల నాటి ఆచారం. దీనికి వివిధ కారణాలు ఉన్నాయి. అరటి ఆకులు సహజంగా కీటకాలు, సూక్ష్మజీవులను కలిగి ఉంటాయి. నీటితో చల్లడం, శుభ్రపరచడం వల్ల ఆకులపై ఉన్న కీటకాలు, సూక్ష్మజీవులు చనిపోతాయి. ఆకులపై దుమ్ము, ధూళిని తొలగించి శుభ్రంగా ఉంచడానికి కూడా ఇలా చేస్తారు. అంతేకాకుండా నీటిని చల్లడం వల్ల ఆకులు గట్టిపడతాయి. ఇలా చేయడం వల్ల తినేటప్పుడు ఆకులు చిరిగిపోవడం వంటి సమస్యలు ఉండవు. అంతేకాకుండా అరటి ఆకుపై నీరు చల్లడం చాలా పవిత్రమైన కార్యమని కూడా నమ్ముతారు. అరటి ఆకులో తిన్న తర్వాత దానిని లోపలికి మడతపెడతారు. అలా చేయడం ఆహారాన్ని తయారు చేసి వడ్డించిన వారికి గౌరవం చూపించే మార్గంగా పరిగణిస్తారు. కొన్నిసార్లు ఆహార అవశేషాలు ఆకు లోపలి భాగంలో ఉంటాయి. అందువల్ల ఆకును బయటి నుండి లోపలికి మడవటం వల్ల అవి జారి పోకుండా ఉంటాయి. అలాగే ఆకును లోపలికి మడతపెట్టడం వల్ల సూర్యరశ్మి దానిలోకి ప్రవేశించకుండా నిరోధిస్తుంది. దీనివల్ల అందులోని ఆహారం చెడిపోకుండా ఉంటుంది.



# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే




శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

## చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?



చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుల్లబారడం ఇంకా ఎముకల పగుళ్ళ వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్పరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది.ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము.ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.

## బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా?



కిడ్నీలో రాళ్లుంటే బీరు తాగితే కరిగిపోతాయని కొన్ని సార్లు వింటుంటాం. ఇది ఎంత వరకు నిజం. బీర్ రాళ్లను కరిగిస్తుందా, రాళ్ళను పగొలగొట్టి వాటిని బయటకు పంపుతుందా? కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది అతిపెద్ద అపోహ. కిడ్నీ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించడానికి పని చేస్తుంది. కిడ్నీలో రాళ్ల వల్ల నొప్పి వస్తోందని, చాలా మంది ఆ రాళ్లను తొలగించుకోవడానికి బీరు తాగడం ప్రారంభిస్తారు. ఇప్పుడు బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య తీరుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి ఈ విషయంలో అసలు నిజం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. ఇది కేవలం అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి శాస్త్రీయ ఆధారం లేదు. అధ్యయనం ప్రకారం, బీర్ ఒక ఆల్కహాలిక్ డ్రింక్. ఇది ఒక మూత్రవిసర్జన, దీనిని తాగినప్పుడు సాధారణం కంటే ఎక్కువ మూత్రం ఉత్పత్తి అవుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు తీయడంలో సహాయపడుతుంది, అయితే ఇది ఇప్పటివరకు ఏ అధ్యయనంలో నిరూపించబడలేదు, అందుకే డాక్టర్ రోగికి బీర్ తాగమని సలహా ఇవ్వడు. సిఫార్సు చేయబడదు. రోగి కిడ్నీలో రాళ్ళను తొలగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బీర్ తాగడం ప్రారంభిస్తే, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉండవచ్చు, అది వ్యసనానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది, అయితే ఎక్కువ బీర్ తాగడం వల్ల మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే డీహైడ్రేషన్ కూడా వస్తుంది, మీ మూత్రపిండాలు దెబ్బతింటాయి. అయితే, మద్యం ఏ సందర్భంలోనైనా హానికరం. రెగ్యులర్ బీర్ తాగేవారిలో ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడం, మూత్రాన్ని వడపోత చేయడం, తద్వారా వ్యర్థాలను బయటకు నెట్టివేయడం కిడ్నీల పని, అయితే ఆహారంలో క్యాల్షియం, పొటాషియం, మినరల్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీల నుంచి వ్యర్థ పదార్థాలు పూర్తిగా తొలగిపోవు. తరువాత, ఈ వ్యర్థ పదార్థాలు క్రమంగా పేరుకుపోతాయి మరియు రాళ్ల రూపాన్ని తీసుకుంటాయి, దీనిని వైద్య భాషలో కిడ్నీ స్టోన్ అంటారు.

## వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్తంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్పరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem



## సుధా కొంగరపై విజయ్ ఫ్యాన్స్ ఫైర్.. చివరకు తగ్గిన సుధ!

టాలెంటెడ్ డైరెక్టర్ సుధా కొంగర పేరు ఇటీవల సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశమైంది. శివ కార్తికేయన్‌తో తెరకెక్కించిన 'పరాశక్తి' సినిమాకు మిక్స్‌డ్ టాక్ వచ్చింది. ఇదే సమయంలో విజయ్ నటించిన 'జననాయగన్' సినిమాకు సెన్సార్ సర్టిఫికెట్ రాకపోవడంతో, విడుదల వాయిదా పడింది. ఈ క్రమంలో విజయ్ సినిమా గురించి ఏమాత్రం స్పందించకుండా... తన సినిమా ప్రమోషన్లో సుధ బిజీగా ఉండటంతో... ఆమెను విజయ్ ఫ్యాన్స్ టార్గెట్ చేశారు. తమ హీరో సినిమాను పక్కన పెట్టి తన సినిమాను ప్రమోట్ చేస్తున్నారని తీవ్రంగా విమర్శలు గుప్పించారు. మొదట ఆమె కూడా ఆ ట్రోల్స్ పట్ల ఘాటుగానే స్పందించారు. ఆ తర్వాత విమర్శలు ఎక్కువ కావడంతో ఓ ఇంటర్వ్యూలో వివాదం ముగిసేలా స్పందించారు. ఇంటర్వ్యూలో సుధ ఓ ఆసక్తికర విషయాన్ని వివరించారు. తాను విజయ్‌కు పెద్ద అభిమానినని, ఆయన సినిమా విడుదలైతే ఫస్ట్ డే ఫస్ట్ షో తప్పకుండా చూస్తానని చెప్పారు. విజయ్ లాంటి స్టార్‌తో పోటీ పడాలనే ఆలోచన తనకు లేదని, పండగ సీజన్ కావడంతోనే 'పరాశక్తి' రిలీజ్ అయ్యిందని తెలిపారు. 'జన నాయగన్' వాయిదా పడటం బాధాకరమని, ఏ సినిమాకూ ఇలాంటి పరిస్థితి రాకూడదని ఆమె అభిప్రాయపడ్డారు. సుధా కొంగర వ్యాఖ్యలతో ట్రోల్స్ తగ్గిపోయాయి. నెటిజన్ల నుంచి ఆమెకు మద్దతు లభిస్తోంది.



## స్టార్ హీరో అసభ్యంగా ప్రవర్తించాడు.. షాకయ్యాను: పూజా హెగ్డే

టాలీవుడ్‌తో పాటు సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న పూజ హెగ్డే చేసిన తాజా వ్యాఖ్యలు సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. తన కెరీర్ ప్రారంభ దశలో ఎదురైన ఒక చేదు అనుభవాన్ని ఆమె ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టడంతో ఈ విషయం హాట్ టాపిక్‌గా మారింది. కెరీర్ మొదట్లోనే ఒక భారీ పాన్ ఇండియా సినిమాలో అవకాశం రావడంతో ఎంతో ఆనందంగా ఆ ప్రాజెక్ట్‌ను ఒప్పుకున్నానని పూజ తెలిపింది. కానీ షూటింగ్ సమయంలో జరిగిన ఒక సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆమె చెప్పింది. షూటింగ్ జరుగుతున్న సమయంలో తన అనుమతి లేకుండానే ఆ సినిమాలో నటించిన స్టార్ హీరో తన క్యారవాన్‌లోకి వచ్చాడని పూజ వెల్లడించింది. అప్పటికే అది తనకు అసౌకర్యంగా అనిపించిందని, ఆ తర్వాత అతడు అసభ్యంగా ప్రవర్తించడంతో పూర్తిగా షాక్‌కు గురయ్యానని చెప్పింది. ఆ క్షణంలో ఏం చేయాలో అర్థం కాకపోయినా, చివరికి సహనం కోల్పోయి అతడిని లాగిపెట్టి కొట్టానని సంచలన వ్యాఖ్యలు చేసింది. అలా చేయగానే అతడు క్యారవాన్ నుంచి బయటకు వెళ్లిపోయాడని పూజ వివరించింది. ఈ ఘటన తర్వాత ఆ హీరోతో కలిసి నటించాలనే ఆసక్తి పూర్తిగా పోయిందని, అందుకే తన సీన్స్‌ను డూప్‌తో షూట్ చేశారని తెలిపింది. అయితే ఆ హీరో ఎవరో మాత్రం ఆమె వెల్లడించలేదు. దీంతో సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మహిళా నటులు ఇండస్ట్రీలో ఎదుర్కొనే సమస్యలపై పూజ వ్యాఖ్యలు మరోసారి చర్చను రేపుతున్నాయి.



# రూమర్లు సృష్టించే వారిపై రష్మిక ఏమన్నారంటే..!

**అలాంటి వార్తలు ఎంతోమందిని పోషిస్తున్నాయి..**
**బతకనీలెమ్మని వదిలేస్తానన్న నటి**
**ఇండస్ట్రీలో ఎక్కువ పారితోషికం వార్తల్లో నిజంలేదని వివరణ**
**చిట్ చాట్ లో అభిమానుల ప్రశ్నలకు జవాబిచ్చిన రష్మిక**

పబ్లిక్ లైఫ్ లో ఉండే తారలపై రూమర్లు తప్పవని నటి రష్మిక మందన్న చెప్పారు. కొన్ని రూమర్లు ఎంతగానో బాధిస్తాయని తెలిపారు. అయితే, రూమర్లు సృష్టించే వారు కేవలం వ్యూస్ తో వచ్చే డబ్బు కోసమే ఆ పని చేస్తారని రష్మిక అన్నారు. ఓ చిట్ చాట్ లో అభిమానుల ప్రశ్నలకు జవాబులిస్తూ రష్మిక పలు ఆసక్తికర విశేషాలను పంచుకున్నారు. "మీడియాలో, సోషల్ మీడియాలో వ్యూస్ కోసం కొంతమంది రూమర్లు సృష్టిస్తుంటారు.. నిజం చెప్పాలంటే ఆ వార్తలు కూడా ఎంతోమందిని పోషిస్తున్నాయి. అందుకే బతకనీ లెమ్మని వదిలేస్తా" అంటూ రష్మిక ఓ అభిమానికి జవాబిచ్చారు. 2016 నుంచి ఇప్పటివరకూ ఒకేలా పనిచేస్తున్నానని రష్మిక చెప్పారు. అన్ని భాషల్లో, అన్ని రకాల చిత్రాల్లోనూ నటించాలనేది తన కోరిక అని చెప్పుకొచ్చారు. భాషాపరమైన హద్దులు పెట్టుకోకుండా సినిమాలను ఎంచుకుంటున్నట్లు తెలిపారు. ఒక హీరోయిన్ గా ప్రేక్షకులకు వినోదాన్ని పంచడమే తన పని అని, అందరికీ నచ్చేలా వైవిధ్యమైన చిత్రాలు చేయడానికి ప్రయత్నిస్తుంటానని వివరించారు. ఇండస్ట్రీలో ఉన్నవారికి నెగెటివిటీ అనేది కామన్ అని రష్మిక చెప్పారు. నటులు అందరి పైనా ఎప్పుడూ ఏవేవో వార్తలు వస్తూనే ఉంటాయన్నారు. అయితే, ఏదో ఒకరోజు ప్రజలకు నిజం తెలుస్తుందనే ఉద్దేశంతోనే వాటిపై స్పందించడం లేదని వివరించారు. జీవితంలో జరిగిన ప్రతి విషయం నుంచి ఏదో ఒకటి నేర్చుకుంటూ ముందుకుసాగుతున్నానని తెలిపారు. ఇండస్ట్రీలో అత్యధిక పారితోషికం తీసుకునే నటి అంటూ తనపై వచ్చిన రూమర్లపై రష్మిక స్పందించారు. అది నిజమైతే బాగుండని తాను కూడా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. తాను హీరోయిన్ గా నటించే సినిమాల్లో ఐటెం సాంగ్ లు చేయడానికి సిద్ధమేనని చెప్పారు. ఇండస్ట్రీలోని ముగ్గురు డైరెక్టర్లు అడిగితే తాను హీరోయిన్ కాకున్నా సరే వారి సినిమాల్లో ఐటెం సాంగ్ లు చేయడానికి సిద్ధమని రష్మిక తెలిపారు. అయితే, ఆ డైరెక్టర్లు ఎవరనేది మాత్రం రష్మిక వెల్లడించలేదు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM